

గురువారం 5 నవంబర్ 2026 పేజీలు : 8

వికసిత్ భారత్--2047 లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి



అంబేడ్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

‘సంఘం శరణం గచ్ఛామి’ నాటక ప్రదర్శనకు మంత్రి వివేక్ వెంకటస్వామి ప్రశంసలు

అంబేడ్కర్ పోరాటం, త్యాగాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం..

చెన్నూరు, బెల్లంపల్లిలోనూ నాటక ప్రదర్శనకు సహకరిస్తాం

రాష్ట్ర శక్తి, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి





మంచిర్యాల, 4, నవంబర్ (ప్రజాజ్యోతి): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జీవిత చరిత్ర, ఆయన చేసిన పోరాటాలు, త్యాగాలు, సామాజిక న్యాయం కోసం సాగించిన ఉద్యమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని రాష్ట్ర శక్తి, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. అంబేడ్కర్ ఆశయాలు, సమానత్వం కోసం ఆయన చేసిన కృషి నేటి తరానికి ఆదర్శప్రాయమని తెలిపారు .హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో బుధవారం అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జీవిత చరిత్ర ఆధారంగా రూపొందించిన ‘సంఘం శరణం గచ్ఛామి’ నాటక ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి వివేక్ వెంకటస్వామి, ఎంపీ మల్లు రవి, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ తదితరులు హాజరై నాటకాన్ని వీక్షించారు. అంబేడ్కర్ బాల్యం నుంచి విద్యాభ్యాసం, వివాహం, అణగారిన వర్గాల హక్కుల కోసం సాగించిన పోరాటాలు, రాజ్యాంగ రచన, దేశానికి ఆయన చేసిన సేవలను నాటక

విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం భోజనం అందించాలి

జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 4,(ప్రజా జ్యోతి)విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషాస్పష్టం చేశారు. బుధవారం నార్నూర్ మండలం గంగాపూర్(జి) గ్రామంలో గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.



నవంబర్‌లో డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ రెన్యువల్ చేసుకుంటేనే పెన్షన్‌కు ఆటంకాలు ఉండవు

సీఎంపీఎఫ్ రీజినల్ కమిషనర్ గోవర్ధన్

సీపీఆర్ఎంఎస్ కార్యుల రెన్యువల్‌కు ప్రత్యేక

కౌంటర్ ఏర్పాటు చేయాలి జీఎం మునిగంటి శ్రీనివాస్

మొదటి రోజు శ్రీరాంపూర్ జీఎం కార్యాలయంలో విశ్రాంత ఉద్యోగులకు డీఎల్‌సీపై అవగాహన



వికసిత్ భారత్--2047 లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

యువత ఆలోచనలతోనే దేశాభివృద్ధికి నూతన దిశ

బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి

మంచిర్యాల, 4, నవంబర్ (ప్రజాజ్యోతి): వికసిత్ భారత్--2047 లక్ష్య సాధనలో దేశంలోని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి పిలుపునిచ్చారు. దేశ నిర్మాణంలో యువతను భాగస్వాములను చేస్తూ, వారి ఆలోచనలు, అభిప్రాయాలను తెలుసుకునే ఉద్దేశంతో వికసిత్ భారత్--2047 కార్యక్రమంలో భాగంగా మంచిర్యాల పట్టణంలోని ఎంఐఎంఎస్ డిగ్రీ కళాశాలలో యువ కాంక్లేవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రఘునాథ్ వెరబెల్లి విద్యార్థులతో ముఖాముఖి చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆకాంక్షలకు అనుగుణంగా 2047 నాటికి భారతదేశాన్ని ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా నిలపాలంటే యువత వినూత్న ఆలోచనలతో ముందుకు రావాలని అన్నారు. దేశ అభివృద్ధిలో విద్య, ఉపాధి, పరిశ్రమల స్థాపన, వ్యవసాయ రంగాల్లో చేపట్టాల్సిన సంస్కరణలపై విద్యార్థులు తమ అభిప్రాయాలను, సూచనలను వెల్లడించారు. యువతలోని సృజనాత్మక ఆలోచనలు, నూతన ఆవిష్కరణలు దేశ ప్రగతికి దోహదపడతాయని పేర్కొన్నారు. అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణం కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, పౌరులందరి సమష్టి కృషితోనే సాధ్యమవుతుందని అన్నారు. వికసిత్ భారత్--2047 సంకల్పాన్ని సాకారం చేసేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అమీరిశెట్టి రాజ్‌కుమార్, వంగపల్లి వెంకటేశ్వర్‌రావు, ఆకుల అశోక్‌వర్ధన్, సత్యనారాయణ, కమలాకర్‌రావు, రాకేష్ రెన్వ, బింగి ప్రవీణ్, తరుణ్‌సింగ్, కళాశాల డైరెక్టర్లు, ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



జనగణనలో ఓబీసీ కాలమ్ ఏర్పాటు చేయాలి

ప్రతి బీసీ కులానికి ప్రత్యేక యూనిక్ కోడ్ కేటాయించాలి

జాతీయ బీసీ కమిషన్ చైర్‌పర్సన్ సాధ్వి నిరంజన్ జ్యోతికి బహిరంగ లేఖ

మంచిర్యాల, 4, నవంబర్ (ప్రజాజ్యోతి): దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న జనగణనలో ప్రత్యేకంగా ఓబీసీ కాలమ్ ఏర్పాటు చేయడంతో పాటు ప్రతి బీసీ కులానికి ప్రత్యేక యూనిక్ కోడ్ కేటాయించే విధంగా కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు జాతీయ బీసీ కమిషన్ చైర్‌పర్సన్ సాధ్వి నిరంజన్ జ్యోతికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం మంచిర్యాల పట్టణంలోని ఇస్లాంపూర్ ప్రాంతంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమెకు బహిరంగ లేఖ రాశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి దాదాపు 80 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ, ఇప్పటివరకు ఏ ప్రభుత్వం కూడా సమగ్రంగా బీసీ కులగణన చేపట్టకపోవడం విచారకరమన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పార్లమెంట్ సాక్షిగా కులగణన చేపడతామని ప్రకటించినప్పటికీ, ప్రస్తుతం నిర్వహిస్తున్న జనగణనలో ప్రత్యేకంగా ఓబీసీ కాలమ్ ఏర్పాటు చేయకపోవడం బీసీ సమాజానికి అన్యాయం చేయడమేనని విమర్శించారు. జనగణనలో ఓబీసీ కాలమ్ ఏర్పాటు చేసి బీసీల జనాభా వివరాలు సేకరిస్తే జనాభా దామాషా ప్రకారం చట్టసభల్లో ప్రాతినిధ్యం, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు, విద్యా, ఉద్యోగ రంగాల్లో తగిన అవకాశాలు కల్పించాల్సి వస్తుందనే ఉద్దేశంతో పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారా అని ప్రశ్నించారు. దేశంలోని అన్ని వర్గాల జనాభా వివరాలను సేకరిస్తున్న ప్రభుత్వాలు బీసీల విషయంలో మాత్రం స్పష్టమైన నిర్ణయం తీసుకోకపోవడం బాధాకరమన్నారు. బీసీలకు దక్కాల్సిన సామాజిక, రాజకీయ వాటాను ఇంకా ఎన్నాళ్లు దూరం చేస్తారని నిలదీశారు. జాతీయ బీసీ కమిషన్ చైర్‌పర్సన్ సాధ్వి నిరంజన్ జ్యోతి ఈ అంశంపై ప్రత్యేకంగా దృష్టి సారించి, జనగణనలో ఓబీసీ కాలమ్ చేర్చడంతో పాటు దేశంలోని ప్రతి బీసీ కులానికి ప్రత్యేక యూనిక్ కోడ్ కేటాయించేలా కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సులు చేయాలని కోరారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం బీసీల న్యాయమైన డిమాండ్‌ను, బీసీ సమాజ ఉద్యమ ఆకాంక్షలను గుర్తించి జనగణనలో ఓబీసీ కాలమ్ ఏర్పాటు చేసి బీసీలకు న్యాయం చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి పెద్దల్ల చంద్రకాంత్, రాష్ట్ర నాయకులు గజ్జల వెంకటయ్య, కడారి సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.



కాకతీయ యూనివర్సిటీ గోల్డ్ మెడల్ సాధించిన మంచిర్యాల గురుకుల విద్యార్థిని ప్రవళిక

అభినందనలు తెలిపిన కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు



మంచిర్యాల, 4, నవంబర్ (ప్రజాజ్యోతి): మంచిర్యాలలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థిని మంతెన ప్రవళిక కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి గోల్డ్ మెడల్ పురస్కారాన్ని అందుకోవడం పట్ల కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పత్తి సునీత హర్షం వ్యక్తం చేశారు. 2022--2025 విద్యా సంవత్సరంలో కళాశాలలో గణితశాస్త్ర విభాగంలో డిగ్రీ పూర్తి చేసిన మంతెన ప్రవళిక కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని కాగజ్‌నగర్ మండలం వంజిరి గ్రామానికి చెందిన విద్యార్థిని. ఎం.పి.సి. విభాగంలో మొత్తం 10 సీజీపీఏలకు గాను 9.18 సీజీపీఏ సాధించి ప్రతిభ కనబరిచినందుకు కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి గోల్డ్ మెడల్ పురస్కారానికి ఎంపికైంది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ పత్తి సునీత మాట్లాడుతూ విద్యార్థిని ప్రవళిక సాధించిన విజయం కళాశాలకు గర్వకారణమని అన్నారు. పట్టుదల, కృషి, అధ్యాపకుల మార్గదర్శకత్వంతో ఉన్నత ఫలితాలు సాధించవచ్చని ఆమె అన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు విద్యార్థులు ప్రవళికను ప్రత్యేకంగా అభినందించి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

భైంసా గ్రీవెన్స్ డేలో ప్రజల సమస్యలు స్వయంగా విన్న ఎస్పీ

ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలని పోలీస్ అధికారులకు ఆదేశాలు

ఎస్పీ డా. జి. జానకి షర్మిల



నిర్మల్ జిల్లా ప్రతినిధి ,నవంబర్ 3 ,(ప్రజాజ్యోతి) నిర్మల్ జిల్లాలోని భైంసా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డేలో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ప్రజల నుంచి ఫిర్యాదులు స్వయంగా స్వీకరించారు. భైంసా సబ్‌డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదుపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, చట్టప్రకారం చర్యలు తీసుకొని సమస్యలను త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు.కుటుంబ సమస్యలకు సంబంధించి వచ్చిన ఫిర్యాదులపై షీ టీం సిబ్బంది ఇరు వర్గాలతో మాట్లాడి కౌన్సిలింగ్ నిర్వహించారు. సమస్యలను పరస్పర అవగాహనతో పరిష్కరించుకునేలా సూచనలు చేశారు. భైంసాలోనే కౌన్సిలింగ్ సదుపాయం కల్పించడంతో బాధితులు సంతృప్తి వ్యక్తం చేశారు.అదేవిధంగా గతంలో నిర్వహించిన గ్రీవెన్స్ డేలలో వచ్చిన ఫిర్యాదుల్లో ఇంకా పరిష్కారం కానివాటిపై ఎస్పీ సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులను ఆలస్యం చేయకుండా పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ప్రజలు తమ సమస్యలను నేరుగా పోలీస్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చేందుకు గ్రీవెన్స్ డే మంచి అవకాశమని, ఈ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని ఎస్పీ తెలిపారు.

ఎల్‌నినో ప్రభావంతో ఉష్ణోగ్రతలు పెరగడం, విద్యుత్ వినియోగం అధికం కావడం

పెరుగుతున్న బొగ్గు డిమాండ్.. ఉత్పత్తి లక్ష్య సాధనలో సింగరేణి దూకుడు పై ప్రత్యేక కథనం...

ఐదు ఏరియాల్లో లక్ష్యానికి మించి ఉత్పత్తి.. ఏడు ఏరియాల్లో వెనుకంజ మందమర్రి 134 శాతం.. సత్తుపల్లి 131 శాతం..

యాదాద్రి ప్రాజెక్టులో అత్యల్పంగా 21 శాతం కార్మికుల భద్రత, సంక్షేమానికి ప్రాధాన్యతన

ఉత్పత్తి పెంపునకు యాజమాన్యం కార్యాచరణ మిగిలిన ఐదు నెలల్లో 2026-27 వార్షిక లక్ష్యాన్ని చేరుకుంటుందా?



మంచిర్యాల, 4, నవంబర్ (ప్రజాజ్యోతి): ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న ఇంధన అవసరాలు, విద్యుత్ ఉత్పత్తి రంగంలో బొగ్గుకు ఉన్న ప్రాధాన్యత నేపథ్యంలో సింగరేణి బొగ్గుకు డిమాండ్ గణనీయంగా పెరుగుతోంది. ముఖ్యంగా ఎల్‌నినో ప్రభావంతో ఉష్ణోగ్రతలు పెరగడం, విద్యుత్ వినియోగం అధికం కావడం వంటి పరిణామాలతో విద్యుత్ ఉత్పత్తి సంస్థలకు బొగ్గు అవసరం మరింత పెరుగుతోంది. ఈ పరిస్థితుల్లో సింగరేణి బొగ్గు ఉత్పత్తి, రవాణాపై యాజమాన్యం ప్రత్యేక దృష్టి సారిస్తోంది. పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా బొగ్గు ఉత్పత్తిని పెంచడంతో పాటు వివిధ విద్యుత్ కేంద్రాలు, పరిశ్రమల అవసరాలకు సరిపడా బొగ్గు సరఫరా చేసేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోంది. సంస్థ ఉన్నతాధికారులు సైతం బొగ్గుకు పెరుగుతున్న డిమాండ్‌ను గుర్తించి ఉత్పత్తి పెంపుపై ప్రత్యేక కార్యాచరణ చేపడుతున్నారు. అయితే ఉత్పత్తి లక్ష్యాల సాధనలో కార్మికుల ప్రాణ భద్రత, సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం కీలకంగా మారింది. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రమాదాలకు తావులేకుండా, సురక్షితమైన పని వాతావరణంలోనే బొగ్గు వెలికితీత జరగాలనే లక్ష్యంతో అధికారులు, కార్మికులు సమష్టిగా కృషి చేస్తున్నారు. భూగర్భ గనుల్లో భద్రతా ప్రమాణాల అమలు, యంత్రాల సమర్థ వినియోగం, సాంకేతిక సమస్యల పరిష్కారం, నిరంతర పర్యవేక్షణతో ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచేందుకు చర్యలు చేపడుతున్నారు. ఒకవైపు పెరుగుతున్న బొగ్గు డిమాండ్‌ను అందిపుచ్చుకోవడం, మరోవైపు కార్మికుల సంక్షేమాన్ని కాపాడటం సింగరేణి ముందున్న ప్రధాన బాధ్యతగా మారింది.

ఉత్పత్తి లక్ష్యాల సాధనలో 96 శాతం పురోగతి .....

2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి అక్టోబర్ 31 నాటికి సింగరేణి సంస్థ మొత్తం 3,24,22,400 టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికి గాను 3,11,60,019 టన్నుల ఉత్పత్తిని సాధించినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఈ లెక్కన 96 శాతం లక్ష్య సాధన నమోదైంది. అంటే నిర్దేశిత లక్ష్యానికి ఇంకా నాలుగు శాతం దూరంలో ఉంది. సంస్థలోని 12 ఏరియాల్లో ఐదు ఏరియాలు లక్ష్యాలను అధిగమించగా, ఏడు ఏరియాలు వెనుకబడ్డాయి. మందమర్రి, సత్తుపల్లి, బెల్లంపల్లి ఏరియాలు లక్ష్యాలను మించి ఉత్పత్తి సాధించి ముందంజలో నిలిచాయి కొన్ని ఏరియాలు అద్భుతమైన పనితీరు కనబరుస్తుండగా, మరికొన్ని ఏరియాలు లక్ష్యాలకు దూరంగా ఉండటం సంస్థలో ఏరియాల వారీగా ఉత్పత్తి వ్యత్యాసాన్ని స్పష్టం చేస్తోంది.

ఏరియాల వారీగా బొగ్గు ఉత్పత్తి వివరాలు...

మందమర్రి ఏరియా 53.46 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 71.81 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసి 134 శాతంతో సింగరేణిలోనే మొదటి స్థానంలో నిలిచింది. సత్తుపల్లి ఏరియా 70.19 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 90.70 లక్షల టన్నులు ఉత్పత్తి చేసి 131 శాతంతో రెండో స్థానాన్ని దక్కించుకుంది. బెల్లంపల్లి ఏరియాని మందమర్రి 17 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 18.21 లక్షల టన్నులు సాధించి 107 శాతంతో లక్ష్యాన్ని అధిగమించింది. ఆర్జీ-2 ఏరియా 47.54 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 47.70 లక్షల టన్నులు ఉత్పత్తి చేసి సుమారు 100 శాతం లక్ష్య సాధనతో కొనసాగుతోంది. ఇక లక్ష్యాలకు దూరంగా ఉన్న ఏరియాలను పరిశీలిస్తే ఆర్జీ-1 ఏరియా 22.34 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 15.62 లక్షల టన్నులు ఉత్పత్తి చేసి 70 శాతం సాధించింది. ఆర్జీ-3 ఏరియా 18.55 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 12.77 లక్షల టన్నులు ఉత్పత్తి చేసి 69 శాతం నమోదు చేసింది. యాదాద్రి ప్రాజెక్టు ఏరియా 3.95 లక్షల టన్నుల లక్ష్యానికి గాను కేవలం 0.72 లక్షల టన్నులు మాత్రమే ఉత్పత్తి చేసి 21 శాతంతో అత్యల్ప స్థానంలో నిలిచింది. భూపాలపల్లి ఏరియా 22.21 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 9.75 లక్షల టన్నులు సాధించి 44 శాతం, కొత్తగూడెం ఏరియా 6.96 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 4.50 లక్షల టన్నులు సాధించి 65 శాతం, ఇల్లెందు ఏరియా 16.20 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 10.71 లక్షల టన్నులు సాధించి 66 శాతం ఉత్పత్తిని నమోదు చేశాయి. అదేవిధంగా గోదావరిఖని ప్రాంతానికి చెందిన ఏరియా 13.70 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 10.93 లక్షల టన్నులు ఉత్పత్తి చేసి 80 శాతం సాధించగా, శ్రీరాంపూర్ ఏరియా 32.27 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 17.13 లక్షల టన్నులు ఉత్పత్తి చేసి 52 శాతంతో వెనుకబడింది. ఈ గణాంకాలను పరిశీలిస్తే మందమర్రి, సత్తుపల్లి ఏరియాలు సంస్థ ఉత్పత్తి పురోగతికి ప్రధాన బలంగా నిలుస్తుండగా, అడ్రియాల, భూపాలపల్లి, శ్రీరాంపూర్ తదితర ఏరియాల్లో ఉత్పత్తి పెంపునకు మరింత కృషి చేయాల్సిన అవసరం కనిపిస్తోంది. సింగరేణి ఉత్పత్తి లక్ష్యాల సాధనలో మందమర్రి, సత్తుపల్లి ఏరియాలు ముందంజలో ఉండగా, అడ్రియాల ప్రాజెక్టు, భూపాలపల్లి, శ్రీరాంపూర్ ఏరియాల పనితీరు మాత్రం యాజమాన్యానికి సవాలుగా మారుతోంది. ముఖ్యంగా అడ్రియాల ప్రాజెక్టులో కేవలం 21 శాతం ఉత్పత్తి మాత్రమే నమోదవడం ఆందోళన కలిగించే అంశం. గత ఏడాదితో పోల్చినప్పుడు కూడా ఈ ఏరియాలో ఉత్పత్తి పరిస్థితి ఆశించిన స్థాయిలో లేకపోవడం గమనార్హం. ఈ ఏరియాల్లో ఉత్పత్తి పెంపునకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి, అవసరమైన యంత్రాలు, సాంకేతిక సదుపాయాలు సమకూర్చడంతో పాటు క్షేత్రస్థాయిలో అధికారుల పర్యవేక్షణ పెంచాల్సిన అవసరం ఉంది. అదే సమయంలో సింగరేణి యాజమాన్యం బొగ్గుకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని వార్షిక ఉత్పత్తి లక్ష్యాన్ని కూడా పెంచినట్లు వార్తలు వెలువడ్డాయి. తొలుత 65 మిలియన్ టన్నులుగా ఉన్న 2026-27 వార్షిక లక్ష్యాన్ని 66.11 మిలియన్ టన్నులకు పెంచినట్లు సమాచారం. విద్యుత్ అవసరాలు, థర్మల్ విద్యుత్ కేంద్రాల డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడైంది. రోజువారీ ఉత్పత్తిని దశలవారీగా పెంచి 2.20 లక్షల టన్నుల స్థాయికి తీసుకెళ్లాలని యాజమాన్యం లక్ష్యంగా పెట్టుకున్నట్లు సమాచారం. బొగ్గు ఉత్పత్తికి అనుగుణంగా ఓపెన్‌కాస్ట్ గనుల్లో ఓవర్‌బర్డెన్ తొలగింపును కూడా పెంచే ప్రణాళికలు రూపొందించింది.

కార్మికుల భద్రతే ప్రధాన ప్రాధాన్యత....

బొగ్గు ఉత్పత్తి పెంపునకు యాజమాన్యం ఎన్ని ప్రణాళికలు రూపొందించినా వాటి అమలులో కార్మికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంటుంది. భూగర్భ గనుల్లో పనిచేసే కార్మికులకు గాలి ప్రసరణ, పైకప్పు భద్రత, యంత్రాల నిర్వహణ, విద్యుత్ భద్రత, అత్యవసర రక్షణ ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలి. ఓపెన్‌కాస్ట్ గనుల్లో కూడా భారీ యంత్రాల నిర్వహణ, ఓబీ తొలగింపు, రవాణా మార్గాల్లో ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు అవసరం. ఉత్పత్తి లక్ష్యాల ఒత్తిడిలో కార్మికుల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టకుండా, సురక్షితమైన పని వాతావరణాన్ని కల్పిస్తూ ఉత్పత్తి పెంపు చేపట్టాలి. కార్మికుల ఆరోగ్యం, సంక్షేమం, పని పరిస్థితుల మెరుగుదలపై యాజమాన్యం ప్రత్యేక శ్రద్ధ చూపితేనే వారి సహకారం మరింత పెరిగి సంస్థ లక్ష్యాల సాధనకు దోహదపడుతుంది.

మిగిలిన ఐదు నెలలు బొగ్గు ఉత్పత్తికి కీలక నెలలు ...

2026-27 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటికే ఏడు నెలలు పూర్తికాగా, మిగిలిన ఐదు నెలలు సింగరేణికి అత్యంత కీలకం కానున్నాయి. అక్టోబర్ 31 నాటికి నమోదైన 96 శాతం పురోగతి సానుకూల శుభ పరిణామమే. అయినప్పటికీ, ఇది ఆ తేదీ వరకు నిర్దేశించిన కాలానుగుణ ఉత్పత్తి లక్ష్యంతో పోల్చిన శాతం మాత్రమే. వార్షిక లక్ష్యాన్ని చేరుకోవడానికి ఇంకా గణనీయమైన ఉత్పత్తి సాధించాల్సి ఉంది. అందుబాటులో ఉన్న గణాంకాల ప్రకారం ఏడు నెలల్లో 31.16 మిలియన్ టన్నుల ఉత్పత్తి సాధించిన సంస్థ, మిగిలిన ఐదు నెలల్లో ఉత్పత్తి వేగాన్ని మరింత పెంచాల్సి ఉంటుంది. ఇందుకోసం రోజువారీ ఉత్పత్తి లక్ష్యాలను పర్యవేక్షించడం, అవసరమైన చోట అదనపు ఉత్పత్తి దినాలు నిర్వహించడం, యంత్రాల సామర్థ్యాన్ని పూర్తిస్థాయిలో వినియోగించడం, వెనుకబడిన ఏరియాలపై ప్రత్యేక దృష్టి సారించడం అవసరం. మొత్తంగా చూస్తే సింగరేణికి ఒకవైపు బొగ్గుకు పెరుగుతున్న డిమాండ్ ఉత్పత్తి పెంపునకు అవకాశంగా మారుతుండగా, మరోవైపు ఏరియాల మధ్య ఉత్పత్తి వ్యత్యాసం సవాలుగా నిలుస్తోంది. మందమర్రి, సత్తుపల్లి, బెల్లంపల్లి ఏరియాల పనితీరు ఇతర ఏరియాలకు స్ఫూర్తిగా నిలవాలి. వెనుకబడిన ఏరియాలు పుంజుకుని, అధికారులు, కార్మికులు సమన్వయంతో పనిచేస్తే లక్ష్య సాధనకు మరింత అవకాశం ఉంటుంది. అదే సమయంలో కార్మికుల భద్రత, సంక్షేమాన్ని విస్మరించకుండా ఉత్పత్తి పెంచడం అత్యంత ముఖ్యం. పెరుగుతున్న బొగ్గు డిమాండ్‌ను సద్వినియోగం చేసుకుంటూ, కార్మికుల సహకారంతో సింగరేణి యాజమాన్యం నిర్దేశించుకున్న 2026-27 వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యమైన 66.11 మిలియన్ టన్నులను చేరుకుంటుందా? లేక లక్ష్యానికి దూరంగా నిలుస్తుందా? అన్నది రానున్న ఐదు నెలల పనితీరుపైనే ఆధారపడి ఉంది.

24 డిమాండ్ల ఒప్పందాన్ని వెంటనే అమలు చేయాలి

జీఎం కార్యాలయం ఎదుట సింగరేణి గుర్తింపు కార్మిక సంఘమైన ఏఐటీయూసీ ధర్నా

పెండింగ్ సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని నాయకుల హెచ్చరిక

మంచిర్యాల, 4, నవంబర్ (ప్రజాజ్యోతి):సింగరేణి గుర్తింపు కార్మిక సంఘమైన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో బుధవారం శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. గుర్తింపు కార్మిక సంఘంగా యాజమాన్యంతో కుదుర్చుకున్న ఒప్పందంలోని 24 డిమాండ్లను వెంటనే అమలు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శులు కందికట్ల వీరభద్రయ్య, ముస్కే సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎస్.కె. బాజీ సైదా మాట్లాడుతూ.. 2026 జూన్ 8న గుర్తింపు కార్మిక సంఘంగా తాము సమ్మె నోటీసు అందించామని తెలిపారు. దీంతో యాజమాన్యం లేబర్ కమిషన్ సమక్షంలో ఆగస్టు 28, 2026న 24 డిమాండ్లపై ఒప్పందం కుదుర్చుకుందని, ఆ ఒప్పందంలోని అంశాలను తక్షణమే అమలు చేయాలని కోరారు. ప్రధానంగా పెండింగ్‌లో ఉన్న డిపెండెంట్ అభ్యర్థులకు నియామక పత్రాలు వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. ప్రతి నెలా మెడికల్ బోర్డు నిర్వహిస్తామని ఒప్పందం చేసుకున్న యాజమాన్యం కేవలం మూడు నెలలు మాత్రమే నిర్వహించి నిలిపివేయడం అన్యాయమని విమర్శించారు. ఒప్పందం ప్రకారం ప్రతినెలా మెడికల్ బోర్డు నిర్వహించాలని స్పష్టం చేశారు. అదేవిధంగా వివిధ రకాల మారుపేర్ల సమస్యలతో పెండింగ్‌లో ఉన్న అర్హులైన అభ్యర్థులందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, ముఖ్యంగా 35 నుంచి 45 సంవత్సరాల వయస్సు గల అభ్యర్థులకు ఒప్పందంలోని నిబంధనల ప్రకారం న్యాయం చేయాలని కోరారు. సొంత ఇంటి పథకాన్ని ఎలాంటి జాప్యం లేకుండా అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకొని గనుల్లో అవసరమైన రక్షణ పరికరాలు, యంత్రాలు, స్పేర్ పార్ట్స్‌ను తక్షణమే సరఫరా చేయాలని అన్నారు. ముఖ్యంగా బూట్లు, హెల్మెట్లు, బిట్లు, డ్రిల్ రాడ్లు తదితర పరికరాల కొరత లేకుండా చూడాలని యాజమాన్యాన్ని కోరారు. అంతేకాకుండా జెన్‌కో, ట్రాన్స్‌కో సంస్థల నుంచి సింగరేణికి రావాల్సిన రూ.59 వేల కోట్ల బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని వెంటనే ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలపై యాజమాన్యం నిర్లక్ష్య వైఖరిని విడనాడి, ఒప్పందంలో పొందుపరిచిన 24 డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని నాయకులు హెచ్చరించారు. లేనిపక్షంలో గుర్తింపు కార్మిక సంఘమైన ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ ఎం శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సంయుక్త కార్యదర్శి రాచర్ల చంద్రమోహన్, ఏరియా కార్యదర్శి సంపత్, జిల్లా కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్, గొర్రె నర్సయ్య, గండి సతీష్, సురేష్, ఫిట్ కార్యదర్శులు గుణిగంటి నర్సింగారావు, సారయ్య, మోతే లచ్చన్న, నవీన్ రెడ్డి, సదానందం, అగు శ్రీకాంత్, గజ్జి రమేష్‌తో పాటు పెద్ద సంఖ్యలో డిపెండెంట్ అభ్యర్థులు పాల్గొన్నారు.





అంబేడ్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి







‘సంఘం శరణం గచ్ఛామి’ నాటక ప్రదర్శనకు మంత్రి వివేక్ వెంకటస్వామి ప్రశంసలు

అంబేడ్కర్ పోరాటం, త్యాగాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం..

చెన్నూరు, బెల్లంపల్లిలోనూ నాటక ప్రదర్శనకు సహకరిస్తాం

రాష్ట్ర శక్తి, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి

మంచిర్యాల, 4, నవంబర్ (ప్రజాజ్యోతి): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జీవిత చరిత్ర, ఆయన చేసిన పోరాటాలు, త్యాగాలు, సామాజిక న్యాయం కోసం సాగించిన ఉద్యమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని రాష్ట్ర శక్తి, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. అంబేడ్కర్ ఆశయాలు, సమానత్వం కోసం ఆయన చేసిన కృషి నేటి తరానికి ఆదర్శప్రాయమని తెలిపారు .హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో బుధవారం అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జీవిత చరిత్ర ఆధారంగా రూపొందించిన ‘సంఘం శరణం గచ్ఛామి’ నాటక ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి వివేక్ వెంకటస్వామి, ఎంపీ మల్లు రవి, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ తదితరులు హాజరై నాటకాన్ని వీక్షించారు. అంబేడ్కర్ బాల్యం నుంచి విద్యాభ్యాసం, వివాహం, అణగారిన వర్గాల హక్కుల కోసం సాగించిన పోరాటాలు, రాజ్యాంగ రచన, దేశానికి ఆయన చేసిన సేవలను నాటక రూపంలో అద్భుతంగా ఆవిష్కరించారు. ప్రతి ఘట్టాన్ని హృద్యంగా ప్రదర్శించడంతో ప్రేక్షకులు విశేషంగా ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, అంబేడ్కర్ కృషిని కేవలం రిజర్వేషన్లకే పరిమితం చేసి చూడకూడదని, అణగారిన వర్గాలకు అన్ని రంగాల్లో సమాన హక్కులు, అవకాశాలు కల్పించేందుకు ఆయన చేసిన పోరాటాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలని సూచించారు. తీవ్రమైన సామాజిక వివక్షను ఎదుర్కొన్నప్పటికీ ఎక్కడా వెనుకడుగు వేయకుండా సమాజ అభ్యున్నతి కోసం అంబేడ్కర్ నిరంతరం పోరాడారని కొనియాడారు. మహాత్మాగాంధీ వంటి ప్రముఖులతోనూ తన సిద్ధాంతాల కోసం చర్చించి, తన ప్రజల హక్కుల సాధనకు కట్టుబడిన మహోన్నత వ్యక్తి అంబేడ్కర్ అని అన్నారు. ప్రస్తుతం ఒత్తిళ్లు, సమస్యలు ఎదురైనప్పుడు వాటిని అధిగమించకుండా వెనుకడుగు వేసే పరిస్థితులు కనిపిస్తున్నాయని, అలాంటి వారికి అంబేడ్కర్ పట్టుదల, నిబద్ధత, పోరాట పటిమ ఆదర్శంగా నిలవాలని మంత్రి పేర్కొన్నారు. సమాజం కోసం ఏదైనా సాధించాలనే సంకల్పం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన త్యాగాలను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ‘సంఘం శరణం గచ్ఛామి’ నాటకం ద్వారా అంబేడ్కర్ జీవిత చరిత్రను ప్రజలకు చేరువ చేస్తున్న అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ నిర్వాహకులను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. గత ప్రదర్శనలతో పోలిస్తే ఈసారి నాటకాన్ని మరింత అద్భుతంగా తీర్చిదిద్దారని, నటీనటులు తమ పాత్రల్లో ఒదిగిపోయి ప్రతిభ కనబరిచారని ప్రశంసించారు. అంబేడ్కర్ జీవిత చరిత్రను మరింత మందికి పరిచయం చేసేందుకు ఈ నాటకాన్ని తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో ప్రదర్శించాలని సూచించారు. ముఖ్యంగా చెన్నూరు, బెల్లంపల్లి ప్రాంతాల్లోనూ పెద్ద ఎత్తున నాటక ప్రదర్శనలు నిర్వహించేందుకు తన వంతు సహకారం అందిస్తానని మంత్రి వివేక్ వెంకటస్వామి హామీ ఇచ్చారు. అంబేడ్కర్ ఆశయాలు, సామాజిక న్యాయం, సమానత్వం, హక్కుల సాధన వంటి విలువలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మంత్రి పిలుపునిచ్చారు.

నవంబర్‌లో డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ రెన్యువల్ చేసుకుంటేనే పెన్షన్‌కు ఆటంకాలు ఉండవు







సీఎంపీఎఫ్ రీజినల్ కమిషనర్ గోవర్ధన్

సీపీఆర్ఎంఎస్ కార్డుల రెన్యువల్‌కు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలి జీఎం మునిగంటి శ్రీనివాస్

మొదటి రోజు శ్రీరాంపూర్ జీఎం కార్యాలయంలో విశ్రాంత ఉద్యోగులకు డీఎల్‌సీపై అవగాహన

మంచిర్యాల, 4, నవంబర్ (ప్రజాజ్యోతి):సింగరేణి విశ్రాంత ఉద్యోగులు, కోల్‌మైన్స్ పెన్షనర్ల సౌకర్యార్థం సీఎంపీఎఫ్ గోదావరిఖని రీజియన్ ఆధ్వర్యంలో చేపట్టిన డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ (డీఎల్‌సీ) క్యాంపెయిన్ 5.0లో భాగంగా బుధవారం శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ కార్యాలయంలో విశ్రాంత ఉద్యోగులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నవంబర్ 4, 5 తేదీల్లో నిర్వహించనున్న ఈ కార్యక్రమాన్ని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా, సీఎంపీఎఫ్ గోదావరిఖని రీజినల్ కమిషనర్ గోవర్ధన్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా అన్ని గనులు, విభాగాలకు చెందిన సంక్షేమ అధికారులతో పాటు సీఎంపీఎఫ్ డీలింగ్ సిబ్బందికి డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ రెన్యువల్ ప్రక్రియపై అవగాహన కల్పించారు. అదే సమయంలో విశ్రాంత ఉద్యోగులు, కోల్‌మైన్స్ పెన్షనర్లు నేరుగా తమ లైఫ్ సర్టిఫికెట్లను పునరుద్ధరించుకునేందుకు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేశారు. పెద్ద సంఖ్యలో హాజరైన పెన్షనర్ల డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్లను అక్కడికక్కడే ఆన్‌లైన్‌లో రెన్యువల్ చేసి, సంబంధిత ధ్రువీకరణ పత్రాల ప్రతులను అందజేశారు.

ప్రతి ఏడాది నవంబర్‌లో తప్పనిసరిగా రెన్యువల్ చేసుకోవాలి

ప్రతి సంవత్సరం నవంబర్ నెలలో డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్‌ను పునరుద్ధరించుకోవడం ద్వారా పెన్షన్ చెల్లింపుల్లో ఎలాంటి అంతరాయం లేకుండా చూసుకోవచ్చని సీఎంపీఎఫ్ రీజినల్ కమిషనర్ గోవర్ధన్ తెలిపారు. పెన్షనర్లు తమ మొబైల్ ఫోన్ల ద్వారానే డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్‌ను ఎలా పునరుద్ధరించుకోవచ్చో తెలియజేసే స్టెప్ బై స్టెప్ విధానంతో రూపొందించిన ప్రత్యేక వీడియోను ఈ సందర్భంగా ప్రదర్శించారు.

విశ్రాంత ఉద్యోగులకు మానవతా దృక్పథంతో సేవలందించాలి

సీఎంపీఎఫ్ అధికారులు కల్పించిన ఈ అవకాశాన్ని విశ్రాంత ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని జీఎం మునిగంటి శ్రీనివాస్ కోరారు. సుదీర్ఘకాలం సింగరేణి సంస్థ అభ్యున్నతికి కృషిచేసిన విశ్రాంత ఉద్యోగులకు సీఎంపీఎఫ్ పెన్షన్, సీపీఆర్ఎంఎస్ కార్డుల రెన్యువల్ తదితర సేవల విషయంలో సంక్షేమ అధికారులు, సంబంధిత సిబ్బంది మానవతా దృక్పథంతో సహకరించాలని సూచించారు. విశ్రాంత ఉద్యోగుల సౌకర్యార్థం సీపీఆర్ఎంఎస్ కార్డుల రెన్యువల్ కోసం పర్సనల్ విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. సీఎంపీఎఫ్ అధికారులు రూపొందించిన డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ రెన్యువల్ వీడియో లింక్‌ను అన్ని గ్రూపుల్లో షేర్ చేసి పెన్షనర్లకు విస్తృతంగా అవగాహన కల్పించాలని కోరారు. గురువారం కూడా శ్రీరాంపూర్ జీఎం కార్యాలయంలో ఈ అవగాహన, రెన్యువల్ కార్యక్రమం కొనసాగనుంది. ఈ కార్యక్రమంలో సీఎంపీఎఫ్ గోదావరిఖని రీజినల్ కమిషనర్ గోవర్ధన్, గుర్తింపు సంఘం బ్రాంచి కార్యదర్శి బాజీ సైదా, డీజీఎం (పర్సనల్) ఎన్. అనిల్ కుమార్, డీవైపీఎం క్రాంతి కుమార్, అన్ని గనుల సంక్షేమ అధికారులు, సీఎంపీఎఫ్ సిబ్బంది, విశ్రాంత ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

ఏసిబి కి చిక్కిన పోలీస్ అవినీతి చేప

రూ 40 వేలు లంచం తీసుకుంటూ ఏసిబి కి పట్టుబడ్డ బజార్ హత్నూర్ ఎస్ ఐ

ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 4,(ప్రజా జ్యోతి)జిల్లాలో అవినీతి అధికారులపై అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) ఉక్కుపాదం మోపు తోంది. ఓ కేసువ్యవహారంలో బాధితుడి నుంచి రూ. 40వేలు లంచం తీసుకుంటూ బజార్ హత్నూర్ పోలీస్ స్టేషన్ లోఎస్ఐగా విధులు నిర్వ హిస్తున్న రమేష్ ఏసీబీ అధి కారులకు దొరికిపోయారు. ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న రమేష్ ఓ కేసు విషయంలో బాధితుడి నుంచి రూ.50 వేలు లంచండిమాండ్ చేశారు. అంత మొత్తం తాను ఇచ్చు కోలేనని బాధితుడు ఎంతగానో బ్రతిమాలాడు. దీంతో స్పందించిన ఎస్సై, ఆ మొత్తాన్ని చివరికి రూ.40 వేలకు కుదించి బేర సారాలు కుదుర్చుకున్నారు. ఎస్సై వేధింపులు భరించలే కపోయిన బాధితుడు నేరుగా ఏసీబీ అధికారులను ఆశ్రయించి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశాడు. బాధితుడి ఫిర్యాదుతో వెంటనే అప్రమత్తమైన ఏసీబీ అధి కారులు పక్కా ప్రణాళిక రచించారు. ఏసీబీ డీఎస్పీ మధు ఆధ్వర్యం



లో సిబ్బంది వ్యూహాత్మకంగా వలపన్నారు. పథకం ప్రకారం బాధితుడి నుంచి ఎస్ఐ రమేష్ రూ.40 వేల నగదు లంచం తీసుకుంటున్న తరుణంలో ఏసీబీ అధికారులు మెరుపు దాడి చేసి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. లంచం సొమ్మును స్వాధీనంచేసు కున్న అధికారులు, ఎస్ఐ రమేష్‌ను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం బజార్ హత్నూర్ పోలీస్ స్టేషన్‌లో విస్తృతంగా సోదాలు



నిర్వహించి, కేసు నమోదు చేశారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి స్థాయి విచారణ కొన సాగుతోంది.

జనసమూహాల్లో అనుమానితుల గుర్తింపునకు కొత్త సాంకేతిక విధానం



ఎఫ్ఆర్ఎస్ కొత్త మాడ్యూల్‌పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల



నిర్మల్ జిల్లా ప్రతినిధి ,నవంబర్ 3 ,(ప్రజాజ్యోతి) నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకునేందుకు నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్ కొత్త మాడ్యూల్‌పై పోలీస్ సిబ్బందితో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జనసమూహాల్లో చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులను, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిని ముఖాల ఆధారంగా గుర్తించే విధానంపై వివరించారు. ఈ సాంకేతికత ద్వారా అనుమానిత వ్యక్తులను త్వరగా గుర్తించి, అవసరమైన చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంటుందని తెలిపారు.అలాగే ఎన్.ఎ.ఎఫ్.ఐ.ఎస్. (నేషనల్ ఆటోమేటిక్ ఫింగరింగ్ ఐడెంటిటీ సిస్టమ్) ద్వారా వేలిముద్రల ఆధారంగా వ్యక్తులను గుర్తించే విధానం గురించి వివరించారు. నేర పరిశోధనలో ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఫింగర్ ప్రింట్ యూనిట్ నిర్మల్ సిబ్బంది, డీసీఆర్బీ సిబ్బంది, ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ నేరాల నియంత్రణకు, ప్రజల భద్రతకు మరింత సమర్థవంతంగా కృషి చేయాలని ఎస్పీ సూచించారు.

ఆశ్రమ పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్సీ దండే విఠల్

బెజ్జూర్ నవంబర్ 04(ప్రజాజ్యోతి):మండలంలోని సోమిని గ్రామంలో ఉన్నా ఆశ్రమ పాఠశాలను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ సందర్శించారు.పాఠశాలలో అందుతున్న విద్యా బోధన, భోజన వసతులు, తాగునీరు, వసతి గృహ సౌకర్యాలు తదితర అంశాలపై విద్యార్థులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులతో నేరుగా తెలుసుకున్నారు. విద్యార్థుల కు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతి, పౌష్టికాహారంతో కూడిన భోజనం అందించాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పాఠశాలలో ఎలాంటి సమస్యలు ఉన్నా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలని తెలిపారు. విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించి చదువులో రాణించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని



సూచించారు ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మరియు సోమిని ఆశ్రమ పాఠశాల హెచ్ ఎం పంద్రం బిక్షమయ్య. ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

మృతుల కుటుంబాలకు బలరాం జాదవ్ పరామర్శ

నేరడిగొండ, నవంబర్ 05 (ప్రజాజ్యోతి): నేరడిగొండ మండలం సావర్గాం గ్రామ సర్పంచ్ మహేందర్ మాతృమూర్తి ఇటీవల మృతి చెందడంతో రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ బుధవారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మహేందర్‌తో పాటు కుటుంబ సభ్యులను ఓదార్చి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, అధైర్యపడవద్దని భరోసా కల్పించారు.అదేవిధంగా సావర్గాం గ్రామానికి చెందిన గులాబ్ సింగ్ ఇటీవల మృతి చెందడంతో ఆయన నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి కుటుంబానికి తన సంతాపాన్ని తెలియజేస్తూ ఓదార్చారు. ఇందులో అధ్యాపకుల



సంఘం నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

గుస్సాడి నృత్యాలు, ప్రత్యేక పూజలతో మార్మోగిన ఆదివాసీ గూడేలు!



నేరడిగొండ, నవంబర్ 04 (ప్రజాజ్యోతి): మండలంలోని ఆరేపల్లి, యాపాలగూడ గ్రామాల్లో ఆదివాసీ సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను ప్రతిబింబించేలా దండారి ఉత్సవాలను గ్రామస్థులు అత్యంత వైభవంగా నిర్వహించారు. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తిశ్రద్ధలతో, నియమనిష్ఠలతో సంప్రదాయ బద్ధంగా వేడుకలు జరుపుకున్నారు.గ్రామ పటేల్, సర్పంచ్ కృష్ణ ఆధ్వర్యంలో ఆయన నివాసం వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ పటేల్ ఇంటి వద్ద ఏర్పాటు చేసిన సంప్రదాయ జెండా చుట్టూ గుస్సాడి సామగ్రిని ఉంచి, ఆదివాసీ ఆచారాల ప్రకారం నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం గ్రామస్థులంతా ఐక్యంగా పాల్గొని దండారి ఉత్సవాలను ఉత్సాహంగా జరుపుకున్నారు. గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలు, తరతరాలుగా వస్తున్న ఆచారాలకు ప్రతీకగా నిలిచే ఈ వేడుకలతో గ్రామాల్లో పండుగ శోభ సంతరించుకుంది. ఆదివాసీ సంస్కృతిని కాపాడుతూ భావితరాలకు అందించడంలో ఇటువంటి ఉత్సవాలు కీలకపాత్ర పోషిస్తున్నాయని గ్రామస్థులు పేర్కొన్నారు.

రాష్ట్ర స్థాయి ఎస్.జి.ఎఫ్ బాడ్మింటన్ పోటీలకు రెబ్బనపల్లి విద్యార్థి



దండేపల్లి,నవంబర్ 4 (ప్రజాజ్యోతి):మంచిర్యాల హైటెక్ సిటీ క్లబ్‌లో జరిగిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా స్థాయి అండర్-14 బాడ్మింటన్ టోర్నమెంట్‌లో దండేపల్లి మండలం రెబ్బనపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థి జె. రాంచరణ్ (7వ తరగతి) అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి అండర్-14 బాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో ఆయన ప్రాతినిధ్యం వహించనున్నట్లు పాఠశాల పి.డి. గాజుల శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని ఇన్‌చార్జ్ ఎంఈవో, హెచ్ఎం మంత్రి రాజు, రూప చారి, సర్పంచ్ కందుల కళ్యాణి అశోక్, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు అభినందించారు.

ఆర్థిక ఇబ్బందులతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఆటో డ్రైవర్.





జన్నారం,నవంబర్4 (ప్రజాజ్యోతి) జన్నారం మండలం లోని చింతగూడ గ్రామానికి చెందిన బాదావత్ రాజు నాయక్ (42) అనే ఆటో డ్రైవర్ ఆర్థిక ఇబ్బందులతో పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినట్టు జన్నారం ఎస్సై జి ఉదయ్ కిరణ్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం రాజు నాయక్ ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషించేవాడు. ఆటో మరమ్మతులకు రావడంతో అప్పులు చేసి మరో రెండు ఆటోలు కొనుగోలు చేశాడు. అయితే నెల రోజుల క్రితం అతని ఆటో బోల్తా పడటంతో మరమ్మతులు చేయించలేక, చేసిన అప్పులు తీర్చలేక ఆర్థిక ఇబ్బందులతో మనస్తాపానికి గురయ్యాడు. ఈ క్రమంలో మంగళ వారం రాత్రి పురుగుల మందు తాగి చింతగూడ శివారులోని గోదావరి ఒడ్డున పడిపోయాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు హుటాహుటిన జన్నారం ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.మృతుడి భార్య బాదావత్ కవిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జన్నారం ఎస్సై తెలిపారు.

ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి



జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నిర్మల్ జిల్లా ప్రతినిధి ,నవంబర్ 4 ,(ప్రజాజ్యోతి)నిర్మల్ జిల్లాలో నిర్మాణంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాల ((ప్రైమరీ హెల్త్ సబ్ సెంటర్లు) పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాల నిర్మాణ పనుల పురోగతిపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలను స్థానికంగానే అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో ఆరోగ్య ఉప కేంద్రాల నిర్మాణాలు చేపట్టినట్లు తెలిపారు. 15వ ఆర్థిక సంఘం, ఎన్ఆర్హెచ్ఎం నిధులతో మంజూరైన నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. మంజూరైనప్పటికీ ఇంకా ప్రారంభం కాని పనులకు సంబంధించి కారణాలను పరిశీలించి, వెంటనే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికే ప్రారంభమైన పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, నిర్దేశించిన గడువులోగా అన్ని పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, పూర్తయిన ఆరోగ్య ఉప కేంద్రాలను ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు ప్రారంభోత్సవ ఏర్పాట్లు చేయాలని సూచించారు.

డిజిటల్ గవర్నెన్స్‌పై సిబ్బందికి అవగాహన కల్పించాలి

అనంతరం జిల్లా ఖజానా శాఖ ఆధ్వర్యంలో డిజిటల్ గవర్నెన్స్‌లో భాగంగా నిర్వహించిన శిక్షణ కార్యక్రమంపై కలెక్టర్ సమీక్షించారు. డిజిటల్ గవర్నెన్స్ విధానంపై సంబంధిత శాఖల అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అన్ని శాఖల అధికారులు, సిబ్బందికి డిజిటల్ గవర్నెన్స్‌పై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. ఈ విధానం ద్వారా పరిపాలనలో పారదర్శకత పెరగడంతో పాటు, ప్రభుత్వ కార్యక్రమాలను కాగిత రహితంగా నిర్వహించేందుకు వీలవుతుందని తెలిపారు. డిజిటల్ విధానాలను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి రాజేందర్, ఈఈ (పంచాయతీ రాజ్) తుకారాం, జిల్లా ఖజానా శాఖ అధికారి సరోజ, పే అండ్ అకౌంట్స్ అధికారి చంద్రశేఖర్, ఎస్టీఓ రమేష్, మాస్టర్ ట్రైనర్ మనోహర్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సింగరేణి రిటైర్డ్ కార్మికుల పెన్షన్ వెంటనే చెల్లించాలి

అఖిల భారతీయ కోల్ పెన్షనర్స్ మహాసంఘ్ అధ్యక్షులు, పులి రాజారెడ్డి



మంచిర్యాల, 4, నవంబర్ (ప్రజాజ్యోతి): సింగరేణి రిటైర్డ్ కార్మికులకు అక్టోబర్ 2026 నెలకు సంబంధించిన పెన్షన్ నవంబర్ 4వ తేదీ వరకు కూడా జమ కాక పోవడంపై అఖిల భారతీయ కోల్ పెన్షనర్స్ మహాసంఘ్ అధ్యక్షులు పులి రాజారెడ్డి బుధవారం తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి నెలా ఒకటో తేదీలోపు అందాల్సిన పెన్షన్ నాలుగో తేదీ వరకు కూడా అందకపోవడం వయోవృద్ధులైన పెన్షనర్లను తీవ్ర మానసిక ఆందోళనకు గురిచేస్తోందన్నారు. ముఖ్యంగా ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ (ఐఓబి), యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (యుబిఐ) ద్వారా పెన్షన్ పొందుతున్న పలువురు రిటైర్డ్ కార్మికులకు పెన్షన్ అందలేదని తెలిపారు. పెన్షన్ ఆలస్యానికి గల కారణాలను సంబంధిత అధికారులు వెల్లడించకపోవడం, పెన్షన్ వివరాలు అడిగినా స్పందించకపోవడం విచారకరమన్నారు. పెన్షనర్ల జీవనాధారమైన నెలవారీ పెన్షన్ చెల్లింపులో ఇటువంటి జాప్యం జరగకుండా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పటికైనా పెండింగ్‌లో ఉన్న పెన్షన్‌ను వెంటనే విడుదల చేయాలని, లేనిపక్షంలో పెన్షనర్లందరినీ సమీకరించి సిఎంపిఎఫ్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.

స్లేట్ స్కూల్‌లో బాణసంచా భద్రతపై అవగాహన



జన్నారం,నవంబర్4(ప్రజాజ్యోతి) జన్నారం మండల కేంద్రంలోని స్లేట్ ఎక్సలెన్స్ పాఠశాలలో మండల అగ్నిమాపక అధికారి దేవానంది శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం రోజున బాణసంచా భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లైసెన్స్ ఉన్న దుకాణాల్లోనే బాణసంచా కొనాలని, బహిరంగ ప్రదేశంలోనే కాల్చాలని, కాటన్ దుస్తులు, పాదరక్షలు, కళ్ళద్దాలు ధరించాలని సూచించారు. పిల్లలను ఒంటరిగా వదలవద్దని, ఒక్కసారి ఒక్క బాణసంచా మాత్రమే వెలిగించాలని చెప్పారు. దగ్గరలో బకెట్ నీరు, ప్రథమ చికిత్స పెట్టె సిద్ధంగా ఉంచుకోవాలన్నారు.బట్టలకు నిప్పు అంటుకుంటే నీరు చల్లడం, దుప్పటి చుట్టడం, పడుకొని దొర్లడం ద్వారా ఆర్పాలని, కాలిన గాయాలపై నీరు పోసి ఆసుపత్రికి తీసుకెళ్ళాలని కంటికి మంట తగిలితే 10 నిమిషాలు నీటితో కడగాలని తెలిపారు. కాలిన చోట క్రీమ్, నూనె పూయవద్దని హెచ్చరించారు.చేతిలో పట్టుకుని, ఇరుకు సందుల్లో, సింథటిక్, వదులు దుస్తులతో కాల్చవద్దని, సొంతంగా బాణసంచా తయారు చేయవద్దని ప్రయోగాలు చేయవద్దని సూచించారు. ప్రమాదం జరిగితే 101 లేదా 9949991101 కు కాల్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్లేట్స్ గ్రూప్ ఆఫ్ చైర్మన్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి, ప్రిన్సిపల్ శిరీన్,అగ్నిమాపక సిబ్బంది సతీష్,ప్రశాంత్, శ్రీకాంత్, శివ కృష్ణ, ఉదయ్ కిరణ్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

దిబ్బ దిబ్బ దీపావళి....!!!!

కనుమరుగవుతున్న తెలంగాణ పల్లెల జనుము కోల సంస్కృతి

ఒకప్పుడు పల్లెల్లో దీపావళికి ప్రత్యేక ఆకర్షణ.. నేటి తరానికి తెలియని జానపద సంప్రదాయం..

పూర్వీకుల జ్ఞాపకాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిది

సామాజిక విశ్లేషకులు ఆళవందార్ వేణు మాధవ్

మంచిర్యాల, 4, నవంబర్ (ప్రజాజ్యోతి):దీపావళి అనగానే దీపాల వెలుగులు, బాణసంచా మోతలు, మిఠాయిల సందడి గుర్తుకొస్తాయి. చిన్నా పెద్దా తేడా లేకుండా ప్రతి ఒక్కరూ ఆనందంగా జరుపుకునే ఈ పండుగకు తెలంగాణ పల్లెల్లో ఒకప్పుడు ప్రత్యేకమైన గ్రామీణ సంప్రదాయం ఉండేది. అదే జనుము కోల సంస్కృతి. చేతిలో జనుము కోల పట్టుకొని, దానికి నిప్పు అంటించి గిరగిరా తిప్పుతూ 'దిబ్బు దిబ్బు దీపావళి.. మళ్లీ వచ్చే నాగుల చవితి' అంటూ పిల్లలు చేసే సందడి పల్లె వాతావరణానికి ప్రత్యేక శోభను తెచ్చేది. నేడు ఆ సంప్రదాయం క్రమంగా కనుమరుగవుతుండటం పల్లె సంస్కృతిపై ఆసక్తి ఉన్నవారిని ఆలోచింపజేస్తోంది.

జనుము కోలతో పల్లెల్లో సందడి

తెలంగాణ గ్రామీణ జీవన విధానంలో వ్యవసాయంతో ముడిపడిన అనేక ఆచారాలు, సంప్రదాయాలు ఉన్నాయి. పంటలు, ప్రకృతి, కాలానుగుణ మార్పులు, పండుగలు ఒకదానితో మరొకటి ముడిపడి ఉండేవి. అందులో భాగంగానే జనుము మొక్కల ఎండిన కాండాలతో కోలలు తయారు చేసి దీపావళి సందర్భంగా వినియోగించేవారు. దీపావళి పండుగ రోజున తెల్లవారుజామున పిల్లలు, యువకులు జనుము కోలలకు నిప్పు అంటించి గిరగిరా తిప్పుతూ సందడి చేసేవారు. చీకటిలో నిప్పురవ్వలు చిమ్ముతూ గుండ్రంగా తిరిగే ఆ కోలలు చూపరులను ఆకట్టుకునేవి. పిల్లలకు అదొక ఆటపాటల సంబరం కాగా, పెద్దలకు తమ చిన్ననాటి మధుర జ్ఞాపకాలను గుర్తుచేసే సందర్భం.

జానపద పలుకుబడిలో పండుగ మాధుర్యం

'దిబ్బు దిబ్బు దీపావళి.. మళ్లీ వచ్చే నాగుల చవితి' అనే జానపద పలుకుబడి ఈ సంప్రదాయానికి ప్రత్యేక గుర్తింపును తెచ్చింది. పండుగల మధ్య ఉన్న కాలానుబంధాన్ని గుర్తుచేస్తూ ఈ మాటలు గ్రామీణ ప్రజల నోట వినిపించేవి. పుస్తకాలలో కనిపించని పల్లె చరిత్ర ఇలాంటి పాటల్లో, మాటల్లో, ఆచారాల్లో సజీవంగా ఉండేది. ఒక తరం నుంచి మరో తరానికి మౌఖికంగా అందిన ఈ సంప్రదాయాలు గ్రామీణ సంస్కృతికి అసలైన ప్రతిబింబాలు.

మారిన జీవనశైలి.. తగ్గిన ఆదరణ

కాలక్రమేణా పల్లె జీవన విధానంలో అనేక మార్పులు చోటుచేసుకున్నాయి. ఉపాధి కోసం పట్టణాలకు వలసలు పెరగడం, ఉమ్మడి కుటుంబ వ్యవస్థ తగ్గిపోవడం, పిల్లల ఆటలు, యువత వినోదాల్లో మార్పులు రావడం వంటి పరిణామాలు సంప్రదాయాలపై ప్రభావం చూపాయి. మొబైల్ ఫోన్లు, టెలివిజన్, సామాజిక మాధ్యమాలు కొత్త వినోద ప్రపంచాన్ని పరిచయం చేశాయి. ఈ క్రమంలో పూర్వీకుల నుంచి వారసత్వంగా వచ్చిన అనేక గ్రామీణ ఆచారాలకు ప్రాధాన్యం తగ్గిపోయింది. ఒకప్పుడు దీపావళి వచ్చిందంటే జనుము కోలలతో సందడి చేసినవారే నేడు ఆ సంప్రదాయాన్ని తమ పిల్లలకు పరిచయం చేయలేని పరిస్థితి నెలకొంది. గ్రామాల్లో ఆచారాలను గుర్తుచేసే పెద్దల సంఖ్య తగ్గడం, యువతలో వాటి పట్ల అవగాహన, ఆసక్తి కొరవడటం కూడా ఈ పరిస్థితికి కారణాలుగా కనిపిస్తున్నాయి.

ఆధునికతతోపాటు మూలాలను కాపాడుకోవాలి

ఆధునికతను స్వీకరించడం తప్పు కాదు. మారుతున్న కాలానికి అనుగుణంగా జీవనశైలి మారడం సహజం. అయితే కొత్తదనాన్ని ఆహ్వానిస్తూనే మన మూలాలను, పూర్వీకుల నుంచి వచ్చిన సాంస్కృతిక వారసత్వాన్ని మరచిపోకూడదు. పండుగలు కేవలం ఆడంబరాలు, ఆర్భాటాలకు పరిమితం కాకుండా మన సంస్కృతి, సంప్రదాయాలను గుర్తుచేసే వేదికలుగా నిలవాలి. పెద్దలు తమ చిన్ననాటి అనుభవాలను పిల్లలకు వివరించడం, జానపద పాటలు, పలుకుబడులు, ఆచారాలను డాక్యుమెంటరీలు, పుస్తకాలు, సాంస్కృతిక కార్యక్రమాల రూపంలో భద్రపరచడం అవసరం.

సంప్రదాయం ముఖ్యం.. భద్రత మరింత ముఖ్యం

సామాజిక విశ్లేషకులు ఆళవందార్ వేణు మాధవ్

జనుము కోల సంప్రదాయాన్ని కేవలం నిప్పుతో చేసే విన్యాసంగా



చూడకూడదు. అది ఒక తరం జీవనానుభవాలను మరో తరానికి పరిచయం చేసే సాంస్కృతిక జ్ఞాపకం. పండుగల సందర్భంగా పిల్లలు, యువకులు కలిసి పాల్గొనడం ద్వారా సామూహిక ఆనందం, సామాజిక అనుబంధం పెంపొందేవి. అయితే మండుతున్న జనుము కోలలతో చేసే విన్యాసాల్లో కాలిన గాయాలు, అగ్ని ప్రమాదాల ముప్పు ఉన్నందున వాటిని యథాతథంగా పునరావృతం చేయడం కంటే భద్రతకు ప్రాధాన్యమివ్వాలి. ప్రమాదకర ప్రదర్శనలను ప్రోత్సహించకుండా పెద్దల అనుభవాలను సమోదు చేయడం, సురక్షితమైన ప్రత్యామ్నాయాల ద్వారా సంప్రదాయాన్ని పరిచయం చేయడం అవసరం.పల్లె సంస్కృతి అనేది కేవలం గతానికి సంబంధించిన జ్ఞాపకం కాదు.. అది మన సామాజిక జీవనానికి గుర్తింపు. కనుమరుగవుతున్న జనుము కోల వంటి సంప్రదాయాలను గుర్తుచేసుకోవడం, వాటి వెనుక ఉన్న సాంస్కృతిక విలువలను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, పండుగ వెలుగులతోపాటు పల్లె సంప్రదాయాల వెలుగులు కూడా భావితరాలకు అందినప్పుడే మన సంస్కృతికి నిజమైన పరిరక్షణ లభిస్తుందని సామాజిక విశ్లేషకులు ఆళవందార్ వేణు మాధవ్ వివరించారు .

సింగరేణి కార్మికుల దీర్ఘకాలిక పెండింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

234 మందికి కారుణ్య నియామకాలు కల్పించాలి.. జనరల్ అసిస్టెంట్లకు ప్రమోషన్లు ఇవ్వాలి

ఐదు ప్రధాన డిమాండ్లపై ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ డా. బి. జనక్ ప్రసాద్ డిమాండ్

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హామీ ఇచ్చినా యాజమాన్యం జాప్యం చేయడం సిగ్గుచేటు

మంచిర్యాల, 4, నవంబర్ (ప్రజాజ్యోతి): సింగరేణి కార్మికులు, ఉద్యోగులు, వారి కుటుంబాలు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక పెండింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించి, అవసరమైన ఉత్తర్వులు జారీ చేయాలని ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ డా. బి. జనక్ ప్రసాద్ సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. బుధవారం జరిగిన ఐఎన్‌టీయూసీ సమావేశం లో అయన పాల్గొన్నారు .ఈ సందర్భం గా మాట్లాడుతూ, కార్మికుల సమస్యల పరిష్కారంలో యాజమాన్యం జాప్యం చేయడం సిగ్గుచేటని, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క సైతం ఈ సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చినప్పటికీ యాజమాన్యం స్పందించక పోవడం బాధాకరమని అన్నారు. ఈ సందర్భంగా డా. జనక్ ప్రసాద్ మాట్లాడుతూ, కార్మికులు, ఉద్యోగులు, వారి కుటుంబాలు ఎదుర్కొం టున్న సమస్యల పరిష్కారంలో యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిం చకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా ఐదు ప్రధాన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని స్పష్టం చేశారు. అవసరమైన అన్ని ప్రక్రియలు పూర్తయినప్పటికీ నియామక ఉత్తర్వుల కోసం ఎదురుచూస్తున్న 234 మంది అర్హులైన అభ్యర్థులకు వెంటనే కారుణ్య నియామక ఉత్తర్వులు జారీ చేయాలని, సింగరేణి ఎగ్జిక్యూటివ్‌లు, కోల్ ఇండియా లిమిటెడ్ (సీఐఎల్) ఉద్యోగులకు వర్తిస్తున్న పెర్క్స్‌పై ఆదాయపు పన్ను మినహాయింపును ఎన్‌సీడబ్ల్యూఏ ఉద్యోగులకు కూడా సమానంగా వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా నిర్ణీత అర్హతలు, నిబంధనల ప్రకారం 190/240 మస్టర్లు పూర్తి చేసిన అర్హులైన జనరల్ అసిస్టెంట్ ట్రైనీలకు వెంటనే ప్రమోషన్ ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. ఉద్యోగుల సర్వీస్ రికార్డులు, వ్యక్తిగత వివరాల్లో ఉన్న అలియాస్ పేర్లు, పేర్లలోని వ్యత్యాసాలకు సంబంధించి దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులన్నింటినీ త్వరితగతిన పరిష్కరించాలని, కార్మికులు, ఉద్యోగుల వైద్యపరమైన సమస్యలను పరిష్కరించేందుకు మెడికల్ బోర్డు సమావేశాలను ప్రతి నెలా క్రమం తప్పకుండా నిర్వహించాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఈ ఐదు సమస్యల పరిష్కారం కోసం ఐఎన్‌టీయూసీ తరఫున పలుమార్లు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ ఆశించిన స్థాయిలో చర్యలు తీసుకోకపోవడంపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క సైతం ఈ సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చిన నేపథ్యంలో యాజమాన్యం ఇకనైనా జాప్యం చేయకుండా ప్రభుత్వం



ఇచ్చిన హామీలను అమలు చేయాలని సూచించారు. కార్మికుల సంక్షేమం, ఉద్యోగుల హక్కుల పరిరక్షణే ఐఎన్‌టీయూసీ ప్రధాన లక్ష్యమని పేర్కొంటూ, అన్ని పెండింగ్ సమస్యలపై తక్షణమే నిర్ణయాలు తీసుకుని అవసరమైన ఉత్తర్వులు జారీ చేయాలని డా. జనక్ ప్రసాద్ డిమాండ్ చేశారు. శ్రీరాంపూర్ సీనియర్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ జెట్టి శంకర్రావు అధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ కేంద్ర ఉపాధ్యక్షుడు గరిగ స్వామి, జనరల్ సెక్రటరీలు ఏనుగు రవీందర్ రెడ్డి, జీవన్ జోయల్, శ్రీరాంపూర్ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ లాగల శ్రీనివాస్, ఏరియా సెక్రటరీ చీటీ చెందు మోహన్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులు కల్పించాలి

అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి

అధికారులకు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశం





మంచిర్యాల, 4, నవంబర్ (ప్రజాజ్యోతి): జిల్లాలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడంతోపాటు, చేపట్టిన అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా నాణ్యతతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. భీమిని మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని బుధవారం కలెక్టర్ సందర్శించారు. పాఠశాలలో నూతనంగా నిర్మిస్తున్న అదనపు తరగతి గదులు, భోజనశాల నిర్మాణ పనులను పరిశీలించారు. పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని, వంటశాల, భోజన ఏర్పాట్ల నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం భీమిని మండలంలోని మల్లిడి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి పనుల పురోగతిని సమీక్షించారు. ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి లబ్ధిదారులకు త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థుల హాజరు, విద్యా ప్రమాణాలు, ఉపాధ్యాయుల బోధనా తీరును పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. గ్రామపంచాయతీ పరిధిలో నూతనంగా నిర్మించనున్న వి.ఓ. భవన నిర్మాణ పనులను కలెక్టర్ ప్రారంభించారు. మహిళా సంఘాల కార్యకలాపాలకు అవసరమైన సౌకర్యాలు కల్పించేలా భవన నిర్మాణాన్ని నాణ్యతా ప్రమాణాలతో చేపట్టాలని అధికారులకు సూచించారు. అనంతరం కన్నెపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్య సేవల నిర్వహణను పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలు, ఇతర సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అక్కడి కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి ప్రహరీ గోడ నిర్మాణ పనులు, పూర్తయిన భోజనశాలను పరిశీలించారు. విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని, వంటశాల నిర్వహణతోపాటు పాఠశాలలోని ఇతర సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. తదనంతరం రైతు వేదికలో ఉపాధి హామీ పథకం కింద నిర్వహిస్తున్న వి.బి.జి. రామ్ జి శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ హాజరయ్యారు. శిక్షణలో పాల్గొన్న సిబ్బందికి అందిస్తున్న అవగాహన, శిక్షణ కార్యక్రమాల నిర్వహణ తీరును పరిశీలించి, పథకం అమలు తీరుపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ పర్యటనలో భీమిని మండల తహసీల్దార్ బికర్ణదాస్, కన్నెపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

సర్పంచ్ వార్డు మెంబర్లు గోవా పర్యటన



లక్ష్మణ చాంద, సెప్టెంబర్ 4 (ప్రజా జ్యోతి) మండలంలోని చామనపల్లి గ్రామ పంచాయతీకి చెందిన సర్పంచ్ ఐట్ల లక్ష్మీ సుదర్శన్ ఆనందంగా సేద తీరేందుకు తన సొంత ఖర్చులతో ఇష్ట పూర్వకంగా గ్రామ ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లను గోవా పర్యటనకు తీసుకెళ్లారు.

కరువు పేరుతో బాధ్యతల నుంచి తప్పించుకోవడం విడ్డూరం

రైతుల పంటల సాగుపై ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వాలి

బీఆర్ఎస్ మంచిర్యాల పట్టణ అధ్యక్షుడు గాదె సత్యం



మంచిర్యాల, 4, నవంబర్ (ప్రజాజ్యోతి):కరువు పరిస్థితులను సాకుగా చూపిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం తన బాధ్యతల నుంచి తప్పించుకోవడం విడ్డూరంగా ఉందని బీఆర్ఎస్ పార్టీ మంచిర్యాల పట్టణ అధ్యక్షుడు గాదె సత్యం విమర్శించారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎల్నినో ప్రభావం పేరుతో ప్రభుత్వం స్పష్టతలేని ప్రకటనలు చేస్తూ రైతులను అయోమయానికి గురిచేస్తోందని ఆరోపించారు. ప్రస్తుత వ్యవసాయ పరిస్థితులపై ప్రభుత్వం రైతులకు స్పష్టమైన భరోసా కల్పించాలని, పంటల సాగుకు అవసరమైన విద్యుత్, ఎరువులు, పురుగుమందుల సరఫరాతో పాటు పంటల కొనుగోళ్లపై స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మంచిర్యాల అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. చెరువులు, కుంటల కింద ఆధారపడి ఉన్న దాదాపు 20 శాతం మంది రైతులు ఇప్పటికే నార్లు పోసి పంటల సాగుకు సిద్ధమవుతున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో వారికి సరిపడా ఎరువులు, నిరంతర విద్యుత్ సరఫరా, పురుగుమందులు అందుబాటులో ఉంచి పంటలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. రైతులు పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేసిన తర్వాత కొనుగోళ్ల విషయంలో ఇబ్బందులు ఎదుర్కోకుండా ముందుగానే ప్రభుత్వం స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలని కోరారు. ఈ అంశాలపై జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే రైతులకు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించ డం వల్ల ప్రజలు, రైతులు సాగునీరు, తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గాదె సత్యం ఆరోపించారు. గోదావరి జలాలను సమర్థవంతంగా వినియోగించుకుని ఉంటే ప్రస్తుత నీటి ఎద్దడి పరిస్థితులు తలెత్తేవి కావన్నారు. నవంబర్ నెలలోనే తాగునీటి సమస్య తీవ్రరూపం దాల్చడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని ఘాటుగా విమర్శించారు. ఇప్పటికైనా మంచిర్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే, జిల్లా అధికార యంత్రాంగం తక్షణమే స్పందించి రైతుల పంటల సాగుకు అవసరమైన ఎరువులు, విద్యుత్, పురుగుమందుల సరఫరాపై చర్యలు తీసుకో వాలని, పండించిన పంటల కొనుగోళ్లకు సంబంధించి స్పష్టమైన హామీ ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు పానుగంటి సత్తయ్య, ఒడ్నాల రవీందర్, తోట తిరుపతి, ఎం. ప్రతాప్, సత్యనారాయణ, చందు, రవి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ కేబుల్ దొంగతనాలకు పాల్పడిన వ్యక్తులు అరెస్ట్



సోన్, నవంబర్ 04 (ప్రజా జ్యోతి):మండలంలోని కడ్తాల్ గ్రామం మరియు చుట్టూ ప్రక్కల గ్రామాలలో మోటార్ కేబుల్ వైర్లను దొంగతనానికి పాల పడిన ఇద్దరు వ్యక్తులని గ్రామ స్తులు పట్టుకొని పోలీస్ వారికి అప్పగించినారు. ఇట్టి విషయం లో సోన్ పోలీస్ వారు కేసు న మోదు చేసుకొని వారిని రిమాం డ్ కి తరలించడం జరిగింది.దొంగతనానికి పాల్పడినవారి వివరాలు కుంచపు లక్ష్మణ్ తండ్రి ఎల్లయ్య, వయస్సు : 23 సం, కులము: వడ్డెర, వృత్తి: కూలీ, ఆర్ /వో న్యూ బొప్పారం మరియు గుపాల్వాడ్ శ్రీనివాస్ ఎస్ /వో హనుమంతు వయస్సు : 26 సం, కులము: నాయకపోడ్, వృత్తి: కూలీ, ఆర్/వో వేల్పూర్ గ్రామం నిజామాబాద్ జిల్లా అను ఇద్దరు ఇది వరకే చాలా దొంగతనం చేసి కేసులల్లో జైల్‌కి వెళ్ళి తిరిగి బయటకి వచ్చి నిన్న మంగళ వారం 03.11.2026 రోజునా కడ్తాల్ గ్రామా శివారులో గల సరస్వతి కెనాల్ లో రైతులు పెట్టుకున్న మోటార్ కేబుల్ వైర్ దొంగతనం చేస్తుండగా పోలం యజమాని అయిన గుర్రం లింగన్న చూసి ప్రక్క పోలంలో గల మరో ఇద్దరు రైతుల సహాయం తో వారిని పట్టుకొని పోలీస్ వారికి అప్పగించడం జరిగింది.

సిరికొండ నూతన ఎస్సైగా కే. రాజశేఖర్ రెడ్డి బాధ్యతల స్వీకరణ

గంజాయి, మాదకద్రవ్యాల నిర్మూలనకు కృషి చేయాలి

చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలపై కఠినంగా వ్యవహరించాలి

గతంలో ఎస్సైగా పనిచేసిన విక్రంకు మావల పోలీస్ స్టే షన్ ఎస్ఐగా బదిలీ



సిరికొండ, నవంబర్ 4,(ప్రజా జ్యోతి)సిరికొండ పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా కే. రాజశేఖర్ రెడ్డి నియామకం కాగా, గతంలో సిరికొండ ఎస్సైగా పనిచేసిన విక్రమ్ మావల పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా బుధవారం జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయంలో నూతన ఎస్సై కే. రాజశేఖర్ రెడ్డి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేసి బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లా డుతూ సిరికొండ పోలీస్ స్టే షన్ పరిధిలో చట్ట వ్యతి రే క, అసాంఘిక కార్యకలా పాలను పూర్తిస్థాయిలో అరిక ట్టాలని సూచించారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల నిర్మూలన కు ప్రత్యేక దృష్టి సారించాలని, మాదకద్ర వ్యాల రహిత జిల్లాగా ఆదిలాబాద్‌ను తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని తెలిపారు.ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించడంతో పాటు శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణకు నిరంతరం కృషి చేయాలని జిల్లా ఎస్పీ సూచించారు.

దేశవ్యాప్త బొగ్గు సంస్థల్లో లైఫ్ సర్టిఫికెట్ పేరుతో విశ్రాంత ఉద్యోగులకు వేధింపులు!

డిజిటల్ ఇండియా స్ఫూర్తికి విరుద్ధంగా కోల్ ఇండియా అనుబంధ సంస్థల వ్యవహారం

ఒకే డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్‌కు పలుచోట్ల మళ్లీ మళ్లీ సమర్పణ నిబంధనలు

కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ జోక్యం చేసుకోవాలని ఏఐఏసీఈ కన్వీనర్ పి.కె. సింగ్ రాథోర్ డిమాండ్

సమస్యలపై చర్చించకుంటే ప్రజాస్వామ్య పద్ధతిలో ఆందోళనకు సిద్ధమని హెచ్చరిక

మంచిర్యాల, 4, నవంబర్ (ప్రజాజ్యోతి):కోల్ ఇండియా లిమిటెడ్ (సీఐఎల్), దాని అనుబంధ బొగ్గు సంస్థల్లో ,సింగరేణి సంస్థలో విశ్రాంత ఉద్యోగులు, మాజీ అధికారులకు డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ల సమర్పణ పేరుతో ఎదురవుతున్న ఇబ్బందులపై ఆల్ ఇండియా అసోసియేషన్ ఆఫ్ కోల్ ఎగ్జిక్యూటివ్స్ (ఏఐఏసీఈ) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీవన్ ప్రమాణ్ డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ విధానం అందుబాటులో ఉన్నప్పటికీ, కోల్ ఇండియా యాజమాన్యం, దాని అనుబంధ సంస్థలు వేర్వేరు నిబంధనలు, ప్రత్యేక పోర్టళ్లు, భౌతిక పత్రాల సమర్పణ విధానాలను అమలు చేస్తూ వృద్ధులైన విశ్రాంత ఉద్యోగులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని ఆరోపించింది. ఈ విధానాలను తక్షణమే సవరించి ఒకే సమగ్ర డిజిటల్ వ్యవస్థను అమలు చేయాలని కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖను కోరింది. ఈ మేరకు ఆల్ ఇండియా అసోసియేషన్ ఆఫ్ కోల్ ఎగ్జిక్యూటివ్స్ (ఏఐఏసీఈ) కన్వీనర్ పి.కె. సింగ్ రాథోర్ బుధవారం (2026 నవంబర్ 4న) కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ కార్యదర్శికి లేఖ రాశారు. సీపీఆర్ఎంఎస్ఈ (కాంట్రిబ్యూటరీ పోస్ట్ రిటైర్మెంట్ మెడికేర్ స్కీమ్ ఫర్ ఎగ్జిక్యూటివ్స్) కింద వైద్య సదుపాయాలు పొందుతున్న విశ్రాంత అధికారుల వార్షిక లైఫ్ సర్టిఫికెట్ సమర్పణలో అనవసరమైన నిబంధనలు, పునరావృత ప్రక్రియలు కొనసాగుతున్నాయని లేఖలో తెలిపారు .

ఒకే సర్టిఫికెట్‌కు పలురకాల నిబంధనలు

కేంద్ర ప్రభుత్వం రూపొందించిన జీవన్ ప్రమాణ్ వ్యవస్థ ఉద్దేశం వృద్ధులు, పెన్షనర్లు కార్యాలయాల చుట్టూ తిరగకుండా బయోమెట్రిక్ విధానంలో డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ సమర్పించి, దేశవ్యాప్తంగా ఒకే కేంద్ర డేటాబేస్ ద్వారా ధ్రువీకరణ పొందేలా చేయడమేనని పి.కె. సింగ్ రాథోర్ గుర్తుచేశారు. అయితే కోల్ ఇండియా ప్రధాన కార్యాలయం నుంచి అనుబంధ సంస్థల వరకు ఈ విధానాన్ని ఏకరీతిగా అమలు చేయడం లేదని విమర్శించారు. కోల్ ఇండియా ప్రధాన కార్యాలయం (సీఐఎల్ హెచ్‌క్యూ) జీవన్ ప్రమాణ్ యాప్ ద్వారా బయోమెట్రిక్ లైఫ్ సర్టిఫికెట్ రూపొందించిన అనంతరం, దాని ప్రామాణిక ఐడీని ప్రత్యేక ఈ-మెయిల్‌కు పంపాలని కోరుతోందని తెలిపారు. వెస్ట్రన్ కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్ (డబ్ల్యూసీఎల్) మాత్రం సొంతంగా రూపొందించిన కల్యాణ్ సేతు పోర్టల్ ద్వారానే సమర్పించాలని నిబంధన విధించిందన్నారు. సౌత్ ఈస్టర్న్ కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్ (ఎస్ఈసీఎల్) ప్రత్యేక అంతర్గత పోర్టల్‌లో ఉద్యోగి లేదా వెండర్ కోడ్ ద్వారా లాగిన్ అయి సర్టిఫికెట్ అప్‌లోడ్ చేయాలని కోరుతోందని, ఈస్టర్న్ కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్ (ఈసీఎల్)లో సీఎంపీఎఫ్ పెన్షన్ కోసం ఒకటి, వైద్య ప్రయోజనాల కోసం మరొకటి చొప్పున రెండు వేర్వేరు డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించాల్సి వస్తోందని వివరించారు. నార్తర్న్ కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్ (ఎన్సీఎల్)లో ధ్రువీకరణ అధికారితో అటెస్ట్ చేయించిన భౌతిక పత్రాలను నిర్దేశిత బ్యాంకు శాఖల ద్వారా పంపాలని కోరుతున్నారని తెలిపారు.

డిజిటల్ ఇండియాకు విరుద్ధంగా ఈ-మెయిల్, భౌతిక పత్రాలు

కోల్ ఇండియా ప్రధాన కార్యాలయం పీఆర్‌బీ సెల్ 26-10-2026న జారీ చేసిన నోటీసు ప్రకారం సీపీఆర్ఎంఎస్ఈ, సీపీఆర్ఎంఎస్ఎన్ఈ లబ్ధిదారులు జీవన్ ప్రమాణ్ ద్వారా రూపొందించిన డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ ఐడీ, మెడికల్ కార్డు స్కాన్



చేసిన పీడీఎఫ్ ప్రతులను ఈ-మెయిల్ చేయాలని సూచించిందని పి.కె. సింగ్ రాథోర్ తన లేఖలో తెలిపారు .ఇప్పటికే కేంద్ర ప్రభుత్వ పోర్టల్‌లో నమోదైన సమాచారాన్ని సంస్థలు నేరుగా పొందే సాంకేతిక సదుపాయాన్ని ఏర్పాటు చేయకుండా, వృద్ధులైన విశ్రాంత ఉద్యోగులే మళ్లీ మళ్లీ పత్రాలను పంపాల్సి రావడం బాధాకరమని విమర్శించారు. అనుబంధ సంస్థల ఐటీ విభాగాలు జాతీయ స్థాయి డేటాబేస్‌తో అనుసంధానం చేసుకోవాల్సిన బాధ్యతను పెన్షనర్లపైకి నెట్టడం సమంజసం కాదన్నారు.

వైద్య బిల్లుల సమర్పణలోనూ వేర్వేరు విధానాలు

సీపీఆర్ఎంఎస్ఈ కింద వైద్య ఖర్చుల రీయింబర్స్‌మెంట్ బిల్లుల సమర్పణలోనూ కోల్ ఇండియా అనుబంధ సంస్థలు భిన్నమైన విధానాలను అనుసరిస్తున్నాయని ఏఐఏసీఈ కన్వీనర్ తన లేఖలో వివరించారు. కోల్ ఇండియా ప్రధాన కార్యాలయం: మెడికల్ పోర్టల్ లేదా యూటీఐఐటీఎస్ఎల్ రిటైరీ పోర్టల్‌లో పాన్ నంబర్, మెడికల్ కార్డు వివరాలు, పాస్‌వర్డ్ లేదా ఓటీపీతో లాగిన్ అయి ఓపీడీ క్లెయిమ్ నమోదు చేయాలి. ఆన్‌లైన్‌లో క్లెయిమ్ ఐడీ పొందిన తర్వాత దానిని భౌతిక బిల్లులపై రాసి ప్రధాన కార్యాలయానికి పంపాలి. డబ్ల్యూసీఎల్: ఎనిమిది అంకెల ఈఐఎస్ నంబర్‌తో డబ్ల్యూసీఎల్ పీఆర్ఎంబీ పోర్టల్‌లో క్లెయిమ్ నమోదు చేయాలి. అనంతరం ఒరిజినల్ బిల్లులు, వైద్యుల ప్రిస్క్రిప్షన్లు నాగ్‌పూర్‌లోని డిస్పెన్సరీకి కొరియర్ చేయాలి. సీసీఎల్: సీసీఎల్ సీపీఆర్ఎంఎస్ వి2 పోర్టల్‌లో మొబైల్ ఓటీపీ ద్వారా లాగిన్ అయి వైద్య పత్రాలను ఒకే పీడీఎఫ్ రూపంలో అప్‌లోడ్ చేయాలి. బిల్లుల నంబర్లు, మొత్తాలను విడిగా నమోదు చేయాలి. ఎంసీఎల్: ఏఆర్పీఏఎన్ పోర్టల్ ద్వారా క్లెయిమ్ నమోదు చేసిన అనంతరం వైద్య బిల్లులు, అనుబంధ పత్రాలను వైద్య విభాగాధిపతికి సమర్పించాలి. ఎస్ఈసీఎల్: చిరాయు లేదా ఉద్యోగుల పోర్టల్‌లో ఈఐఎస్ నంబర్, స్మార్ట్ కార్డు వివరాలతో నమోదు చేసి, అనంతరం అసలు రశీదులను సంబంధిత ప్రాంతీయ కార్యాలయాలకు అందించాలి. బీసీసీఎల్: ఎగ్జిక్యూటివ్ పోర్టల్‌లో ఆన్‌లైన్ నమోదు ద్వారా ఫైల్ ట్రాకింగ్ నంబర్ పొందిన తర్వాత భౌతిక పత్రాలను సమర్పించాలి. ఎన్సీఎల్, ఈసీఎల్: కేంద్ర కోల్ ఇండియా ఈఆర్పీ విధానం లేదా స్థానిక వైద్య విభాగాల ద్వారా సంప్రదాయ త్రైమాసిక భౌతిక క్లెయిమ్ ప్రక్రియను కొనసాగిస్తున్నాయని లేఖలో ఈ విషయాలను వివరించారు .

సీసీఎల్‌లో ఆఫ్‌లైన్ బిల్లుల స్వీకరణ నిలిపివేతపై అభ్యంతరం

సెంట్రల్ కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్ (సీసీఎల్) వైద్య బిల్లులను ఆన్‌లైన్‌లో





మాత్రమే సమర్పించాలని తప్పనిసరి చేస్తూ, ఆఫ్‌లైన్‌లో బిల్లులు స్వీకరించే విధానాన్ని నిలిపివేయడంపైనా పి.కె. సింగ్ రాథోర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. వయోవృద్ధులైన విశ్రాంత ఉద్యోగులు సాంకేతిక పరిజ్ఞానం, ఇంటర్నెట్, పోర్టల్ వినియోగంలో ఎదుర్కొనే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఆన్‌లైన్‌తో పాటు ఆఫ్‌లైన్ విధానాన్ని కూడా కొనసాగించాలని ఏఐఏసీఈ కోరుతోందని తెలిపారు. ఈ అంశంపై సంఘం పలుమార్లు నిర్మాణాత్మక సూచనలు, ప్రతిపాదనలు చేసినప్పటికీ కోల్ ఇండియా యాజమాన్యం తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. విశ్రాంత ఉద్యోగులు, మాజీ అధికారుల సంక్షేమానికి సంబంధించిన విధానపరమైన నిర్ణయాలు తీసుకునే ముందు వారి ప్రతినిధులతో చర్చలు జరపాలని డిమాండ్ చేశారు.

చర్చలు జరపాలి.. లేదంటే ఆందోళన

కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ వెంటనే జోక్యం చేసుకొని కోల్ ఇండియా, దాని అనుబంధ సంస్థలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని ఏఐఏసీఈ కన్వీనర్ పి.కె. సింగ్ రాథోర్ కోరారు. సీపీఆర్ఎంఎస్ఈ, సీపీఆర్ఎంఎస్ఎన్ఈ పథకాల అమలులో ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి సంఘం ప్రతినిధులతో అర్థవంతమైన చర్చలు నిర్వహించాలని సూచించారు. విశ్రాంత ఉద్యోగులకు సంబంధించిన ఏ విధాన మార్పు లేదా కొత్త నిబంధన అమలు చేయడానికి ముందుగా వారి ప్రతినిధులతో సంప్రదింపులు జరిపి, సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని స్పష్టం చేశారు. లేకపోతే అనవసరమైన ఇబ్బందులు, అసంతృప్తి, వివాదాలు తలెత్తుతాయని హెచ్చరించారు. కోల్ ఇండియా యాజమాన్యం ఇప్పటికైనా స్పందించి ఏకీకృత డిజిటల్ విధానాన్ని అమలు చేయాలని, జీవన్ ప్రమాణ్‌లో నమోదైన లైఫ్ సర్టిఫికెట్లను నేరుగా ధ్రువీకరించే వ్యవస్థను ఏర్పాటు చేయాలని పి.కె. సింగ్ రాథోర్ కోరారు. విశ్రాంత ఉద్యోగుల న్యాయమైన సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యం కొనసాగిస్తే వారి హక్కులు, ప్రయోజనాల పరిరక్షణ కోసం ప్రజాస్వామ్య, సంఘటిత పద్ధతుల్లో ఆందోళన కార్యక్రమాలు చేపట్టక తప్పదని హెచ్చరించారు. ఏఐఏసీఈ కన్వీనర్ పి.కె. సింగ్ రాథోర్ సంతకం చేసిన ఈ లేఖ ప్రతులను కేంద్ర బొగ్గు శాఖ మంత్రి, కోల్ ఇండియా లిమిటెడ్ చైర్మన్‌కు కూడా పంపించారు. విశ్రాంత బొగ్గు ఉద్యోగులు, మాజీ అధికారుల సమస్యల పరిష్కారానికి తక్షణ జోక్యం చేసుకోవాలని కోరారు.

జీవో 14ను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలి

మున్నూరు కాపుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తే సహించేది లేదు

కాంగ్రెస్ ప్రభుత్వంపై మున్నూరు కాపు రాష్ట్ర కార్యదర్శి గాదె సత్యం ఆగ్రహం

మంచిర్యాల, 4, నవంబర్ (ప్రజాజ్యోతి):మున్నూరు కాపులపై కాంగ్రెస్ ప్రభుత్వం పెత్తనం చెలాయించాలని చూస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యదర్శి, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఇన్‌చార్జి గాదె సత్యం స్పష్టం చేశారు. మున్నూరు కాపుల ఆత్మగౌరవ భవనాల నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 14ను వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని తన నివాసంలో బుధవారం మున్నూరు కాపు సంఘం నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గాదె సత్యం మాట్లాడుతూ, గత ప్రభుత్వం మున్నూరు కాపు సంఘం ఆత్మగౌరవ భవనం నిర్మాణం కోసం ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయించిందని గుర్తుచేశారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా జీవో నంబర్ 19 ద్వారా భవన నిర్మాణానికి రూ.5 కోట్ల నిధులు ప్రకటించిందని తెలిపారు. అయితే తాజాగా జీవో నంబర్ 14 ద్వారా ఆత్మగౌరవ భవనాల నిర్మాణ ప్రక్రియపై ఆంక్షలు విధించే ప్రయత్నం చేయడం సరికాదన్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం మున్నూరు కాపుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. జీవో నంబర్ 14ను మున్నూరు కాపు సంఘం తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని, ప్రభుత్వం వెంటనే ఈ జీవోను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆత్మగౌరవ భవనాల నిర్మాణానికి గతంలో ఇచ్చిన హామీలను గౌరవించి, వాటి నిర్మాణానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా చర్యలు చేపట్టాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ డిమాండ్లపై సానుకూలంగా స్పందించకపోతే గ్రామస్థాయి నుంచి మండల, పట్టణ, జిల్లా స్థాయిల వరకు ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని స్పష్టం చేశారు. మున్నూరు కాపుల హక్కులు, ఆత్మగౌరవం విషయంలో రాజీపడే ప్రసక్తే లేదన్నారు. మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పుట్టం పురుషోత్తమరావు ఆదేశాల మేరకు ఈ



విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి ప్రభుత్వానికి తమ డిమాండ్లను తెలియజేస్తున్నట్లు గాదె సత్యం తెలిపారు.ఈ సమావేశంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబులపు శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు తోట శ్రీనివాస్, అరుణ్, రుణాల రవీందర్, బోయిని హరిబాబు, తన్నీరు మధుకర్, ఉమేష్, ఉప్పాల స్వర్ణాకర్, పడాల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య ఆరోగ్య శాఖకు చెందిన సిబ్బంది తమ న్యాయమైన డిమాండ్ల సాధన కొరకు

కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిరసన ఆందోళన ధర్నా చేస్తున్న నేపథ్యంలో

నర్సింగ్, వైద్య సిబ్బంది కొరతతో ప్రభుత్వ వైద్య సేవలకు అంతరాయం:

చిన్నపిల్లల వేయించాల్సిన రోగ నిరోధక టీకాలు,గర్భిణీ లకు అవసరమైన ఇంజక్షన్లు వైద్య పరీక్షలకు అత్యంత దారుణ దాపురస్థితి:

కాగజ్నగర్ నౌగాం బస్తి అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ లో వైద్య సిబ్బంది అందుబాటు లో లేక పేషెంట్లకు తీవ్ర ఇబ్బందులు:

ప్రభుత్వం,వైద్య ఆరోగ్యశాఖ బాధ్యత వహించి వెంటనే స్పందించి వైద్య సేవలను పునరుద్ధరించాలని ప్రజలు కోరుతున్నారు:

నవంబర్4,సిర్పూర్-టి కానిస్టెన్సీ కరస్పాండెంట్ ప్రజాజ్యోతి: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)నియోజక వర్గంలోని మండలం పట్టణంలోని నౌగాం బస్తి లో ఉన్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్, అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్, లో వైద్య సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో పేషెంట్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వైద్యులు,వైద్య సిబ్బంది ఆందోళనతో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ లో నర్సింగ్ సిబ్బంది కొరత చిన్నారుల టీకాలకు గర్భిణీలకు అవసరమైన వైద్య సేవలకు అంతరాయం ఏర్పడింది ప్రభుత్వ వైద్య సేవలకు అంతరాయం పసిపిల్ల లకు గర్భిణీ మహిళలు ఎన్నో ఇబ్బందులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రు. ప్రమాదంలో వైద్య ఆరోగ్యశాఖ ప్రభుత్వ పనితీరుపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్న ప్రజలు పసిపిల్లలకు వేయించాల్సిన రోగ నిరోధక టీకాలు,ర్భిణీ మహిళలకు అవసరమైన ఇంజెక్షన్లు, వైద్య పరీక్షలు,ఇతర ప్రాథమిక ఆరోగ్య సేవలకు అంతరాయం ఏర్పడి పేషెంట్లకు వైద్యం అందక ఇబ్బందులు తలెత్తుతున్నాయి.విశ్వసనీ య సమాచారం ప్రకారం, వైద్య ఆరోగ్య శాఖకు చెందిన సిబ్బంది తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద ఆందోళన, ధర్నా నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో కాగజ్‌నగర్ లోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో నర్సింగ్ సిబ్బంది (సిస్టర్లు) అందు బాటులో లేకపోవడంతో సాధారణ వైద్య సేవలకు అంతా రాయం ఏర్పడుతుంది.పసిపిల్లు ,గర్భిణీ మహిళలు చేసిన తప్పేంటి?ఈ పరిస్థితి అత్యంత ఆందోళన కరమైనది. ఎందుకంటే చిన్నారు లకు రోగ నిరోధక టీకాలు వేయించడం గర్భిణీ మహిళలకు అవసరమైన వైద్య సంరక్షణ అందించ డం అత్యంత ముఖ్యమైనవి. ఇలాంటి సమయంలో ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో అవసరమైన వైద్య సిబ్బంది అందు బాటులో లేకపోతే సామాన్య ప్రజలు తమ ప్రాథమిక వైద్య అవసరాలను ఎక్కడ తీర్చుకోవాలి అనే ప్రశ్న తలెత్తుతోంది. వైద్యులు, వైద్య సిబ్బంది తమ డిమాండ్ల సాధన కోసం ఆందోళన చేయడం వారి హక్కు. ప్రభుత్వం వారి న్యాయమైన డిమాండ్లను సాను కూలంగా పరిశీలించి పరిష్కరించాలి.అయితే ఆందోళనల ప్రభావం సామాన్య ప్రజలు, పసిపిల్లలు, గర్భిణీ మహిళలపై పడటం ఎంతమాత్రం సమంజసం కాదు. ఆందోళన సమయంలో కూడా ప్రజలకు అందాల్సిన వైద్య సేవలకు అంతరాయం కలగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం, వైద్య ఆరోగ్య శాఖపై ఉంది.వైద్య ఆరోగ్య శాఖ,ప్రభుత్వం జవాబుదారీతనం అవసరం కాగజ్‌నగర్ వంటి ముఖ్యమైన పట్టణ ప్రాంతంలో ప్రాథమిక వైద్య సేవలకు అంతరాయం కలగడం వైద్య ఆరోగ్య శాఖ, రాష్ట్ర ప్రభుత్వ పని తీరుపై పలు ప్రశ్నలను లేవనెత్తుతోంది. కేవలం ప్రభుత్వ ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాల భవనాలు ఏర్పాటు చేస్తే సరిపోదు. వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, అవసరమైన వైద్య సదుపాయాలు నిరంతరం అందుబాటు లో ఉండేలా చూడటం కూడా ప్రభుత్వ ప్రాథమిక బాధ్యత.తెలంగాణ ప్రభుత్వం కేవలం ప్రకటనలు, హామీలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలి. వైద్య సిబ్బంది డిమాండ్లను పరిష్కరించడంతో పాటు ప్రజారోగ్య వ్యవస్థ పూర్తిగా స్తంభించకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.జిల్లా యంత్రాంగం తక్షణమే స్పందించాలి ప్రజా వర్గాల నుంచి జిల్లా కలెక్టర్, డీఎంహెచ్ఓ వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికా రులు ఈ సమస్యపై వెంటనే స్పందించి, ఆందోళన కొనసాగుతున్న సమయంలోనూ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో ప్రత్యామ్నాయ నర్సింగ్ సిబ్బంది, అవసరమైన వైద్య సిబ్బందిని నియమించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.ముఖ్యంగా చిన్నారుల రోగనిరోధక టీకాల కార్యక్రమం, గర్భిణీ మహిళలకు వైద్య పరీక్షలు, అవసరమైన ఇంజెక్షన్లు, ఇతర ప్రాథమిక వైద్య సేవలు ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగేందుకు అత్యవసర చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.ప్రజా రోగ్యం అనేది సాధారణ పరిపాల నా అంశం కాదు, అది ప్రభుత్వానికి ఉన్న ప్రాథమిక బాధ్యత. ప్రభుత్వ వైద్య సేవల్లో నిర్లక్ష్యం, అధికారుల అలసత్వం, పరిపాలనా వైఫల్యాల కారణంగా పేదలు, సామాన్య ప్రజలు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి రాకూడదు. ఈ సమస్యపై ప్రభుత్వం, వైద్య ఆరోగ్య శాఖ బాధ్యత వహించి వెంటనే స్పందించి కాగజ్‌నగర్‌లో వైద్య సేవలను పునరుద్ధరించాలని ప్రజలు కోరుతున్నారు.



ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమ్మెకు ఏఐటీయూసీ సంపూర్ణ మద్దతు న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ విధానాన్ని రద్దు చేసి ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు

మంచిర్యాల, 4,నవంబర్ (ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగులు అక్టోబర్ 13 నుంచి చేపట్టిన నిరవధిక సమ్మెకు ఏఐటీయూసీ మంచిర్యాల జిల్లా సమితి సంపూర్ణ మద్దతు ప్రకటించింది. మంచిర్యాల జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన, నిరాహార దీక్షలు చేపడుతున్న ఉద్యోగులకు సంఘీభావం తెలిపింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు మాట్లాడుతూ ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.గత 15 నుంచి 20 సంవత్సరాలుగా ఎన్‌హెచ్‌ఎం పరిధిలో అనేక మంది ఉద్యోగులు కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తూ ప్రజలకు వైద్య ఆరోగ్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు ప్రజారోగ్య పరిరక్షణలో ఏఎన్ఎంలు, స్టాఫ్ నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మసిస్టులు, వైద్యాధికారులు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు తదితర ఉద్యోగులు కీలక పాత్ర పోషిస్తున్నార న్నారు. ఇంతకాలం అంకితభావంతో సేవలందిస్తున్నప్పటికీ ఉద్యోగులకు నేటికీ ఉద్యోగ భద్రత లేకపోవడం, కనీస సర్వీసు హక్కులు కల్పించకపోవడం విచారకరమన్నారు. సమాన పనికి సమాన వేతనం అందడం లేదని, చాలీచాలని వేతనాలతో కుటుంబాలను పోషించుకుంటూ తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ ఉద్యోగులు చేస్తున్న సమ్మె, నిరాహార దీక్షలు వారి న్యాయమైన హక్కుల కోసం సాగిస్తున్న పోరాటమని స్పష్టం చేశారు.ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులందరినీ అర్హతలు, ప్రభుత్వ నిబంధనల ప్రకారం క్రమబద్ధీకరించాలని, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ విధానాన్ని రద్దు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని మేకల దాసు డిమాండ్ చేశారు. అదేవిధంగా 100 శాతం గ్రాస్ శాలరీ చెల్లించాలని, 2022 నుంచి పెండింగ్‌లో ఉన్న 5 శాతం వార్షిక ఇంక్రిమెంట్లు అమలు చేయాలని, 8 శాతం లాయల్టీ బోనస్ చెల్లించాలని, పెండింగ్ పీఆర్సీ బకాయిలను విడుదల చేయాలని కోరారు. ప్రతి నెల 5వ తేదీలోపు వేతనాలు చెల్లించాలని, మహిళా ఉద్యోగులకు 180 రోజుల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు కల్పించాలని, ఉద్యోగులందరికీ ఈహెచ్ఎస్, ఈఎస్ఐ, జీవిత బీమా సౌకర్యాలు కల్పించాలని పేర్కొన్నారు. విధుల్లో మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించడంతో పాటు అర్హులైన కుటుంబ సభ్యులకు ఉద్యోగ అవకాశం కల్పించాలని, ఉద్యోగులపై వేధింపులు, అక్రమ తొలగింపులను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ప్రజలకు నిరంతరం వైద్య సేవలందిస్తున్న ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల



సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం తగదని మేకల దాసు అన్నారు. ప్రజారోగ్య వ్యవస్థలో కీలకమైన ఉద్యోగులను సంవత్సరాల తరబడి కాంట్రాక్టు పద్ధతిలో కొనసాగించడం వల్ల వారి కుటుంబాలు అభద్రతకు గురవుతున్నారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, ఉద్యోగ సంఘాల నాయకులతో వెంటనే చర్చలు జరిపి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు మిట్టపల్లి పౌలు, జిల్లా కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్, వనం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం భోజనం అందించాలి



జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 4,(ప్రజా జ్యోతి)విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషాస్పష్టం చేశారు. బుధవారం నార్నూర్ మండలం గంగాపూర్(జి) గ్రామంలో గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలోని విద్యార్థుల హాజరు శాతం, మౌలిక వ సతులను పరిశీలించారు. ఉపాధ్యాయులతో మాట్లాడి బోధనా ప్రమాణాలు, విద్యార్థుల అభ్యాసన సామర్థ్యం పై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులకు నా ణ్యమైన విద్య అందించడంతో పాటు వారికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని సూచించారు. మధ్యాహ్న భోజన పథకం అమలును పరిశీలించి నిర్దేశించిన మెనూ ప్రకారం ఆహారం అందించాలన్నారు. పాఠశాల పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఉపాధ్యాయులు, సిబ్బందికి సూచించారు. విద్యార్థు ల్లో ఆంగ్ల





భాషానైపు ణ్యాలను కలెక్టర్ పరిశీలించి అభినందించారు. పాఠశాల ఆవరణలోని బోర్ వద్ద ఇంకుడు గుంత నిర్మించాలని ఆదేశించారు. అంతకుముందు గ్రామస్థులు పాఠశాల ఆవరణలో ప్రహరీగోడ నిర్మించాలని, నూతన అంగన్వాడీ భవనం మంజూరు చేయాలని





కోరాగా, ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ ప్రక్రియలో ఉట్నూర్ సబ్ కలెక్టర్ ప్రణయ్ కుమార్, తహసిల్దార్ రాజలింగు, ఎంపి డిఓ పుల్లయ్య, ఉపాధ్యాయురాలు శోభా, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

రైతు గర్జన విజయవంతం



కేటీఆర్‌ను కలిసిన జోగు రామన్న

రైతాంగ ఐక్యత కాంగ్రెస్ ప్ర భుత్వానికి హెచ్చరిక

మాజీ మంత్రి జోగు రామన్న

ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 4,(ప్రజా జ్యోతి) ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో రైతుల సమస్యల పరిష్కా రం కోసం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు గర్జన కార్యక్రమం విజ యవంతం కావడంతో మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు జోగు రామన్న, భార్గవ్ దేశ్పాండే, యువ నాయకుడు జోగు మహేంద ర్‌లు హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బీఆర్ఎ స్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆ ర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి రైతు గర్జన విజయ వంతమైన విషయాన్ని వివరించి అభినందనలు తెలిపా రు.ఈ సందర్భంగా జోగు రామన్న మాట్లాడుతూ కేసీ ఆర్, కేటీఆర్‌ల స్ఫూర్తివంతమైన నాయకత్వంలో గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అనేక సంక్షేమ పథకాల ద్వారా రైతాంగానికి అండగా నిలిచామని పేర్కొన్నారు. రైతుబంధు, రైతుబీమా, 24 గంటల ఉచిత విద్యుత్, సాగునీటి సౌకర్యాలు వంటి పథకాలతో రైతుల ఆర్థిక, వ్యవసాయ అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేసిందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రైతుబంధు, రైతుబీమా అమలులో జాప్యం, వ్యవసాయ అవసరాలకు తగిన ప్రోత్సాహం లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలనే సంకల్పంతోనే రైతు గర్జన కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. రైతు గర్జనకు జిల్లా నలుమూలల నుంచి రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ ఐక్యతను చాటడంతో పాటు గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనపై తమకున్న అభిమానాన్ని, నమ్మకాన్ని మరోసారి వ్యక్తం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా రైతాంగం ఐక్యమత్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన హెచ్చరికలు జారీ చేసిందన్నారు. రానున్న రోజుల్లో రైతాంగ సంక్షేమం కోసం కేసీఆర్ నాయకత్వం మళ్లీ రావాలని రైతులు ఆకాంక్షిస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వ స్వార్థపూరిత రాజకీయాలకు చరమగీతం పాడేందుకు ప్రతి ఒక్కరూ కంకణబద్ధులై ఉన్నారని జోగు రామన్న పేర్కొన్నారు.

జాతీయ రహదారిపై దారుణం









బైక్ ను ఢీకొట్టిన లారీ

బీఎస్ఎఫ్ జవాన్ మృతి

ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 4, (ప్రజా జ్యోతి)44వ జాతీయ రహదారిపై దారుణం చోటుచేసుకుంది. ఆదిలాబాద్ జిల్లా గుడిహ త్నూర్ మండల పరిధిలోని సీతగొంది వద్ద జాతీయ రహదారిపై బుధవారం మధ్యాహ్నం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో బీఎస్ఎఫ్ జవాన్ మృతి చెందారు. ఇచ్చోడ నుంచి బైక్ పై ఆది లాబాద్ కు వెళ్తున్న తరుణంలో వెనుక నుంచి మితి మీరిన వేగంతో, అజాగ్రత్తగా వచ్చిన ఓ లారీ బైక్ ను బలంగా ఢీకొట్టడంతో బీ ఎస్ ఎఫ్ జవాన్ జాదవ్ సాయి (28) అక్కడికక్కడి మృతి చెందాడు. బైక్పై ఉన్న ఆయన మిత్రుడు ఓంకార్ కు తీవ్ర గాయాలతో బయట పడ్డారు. ఇటీవల సెలవుపై ఇచ్చోడమండలం జామెడి స్వగ్రామానికి వచ్చిన సాయి, దీపావళి పండుగ సందర్భంగా బట్టలు కొనుగోలు చేసేందుకు తన స్నేహితుడు ఓంకార్‌తో కలిసి ద్విచక్ర వాహనంపై ఆదిలాబాద్‌కు బయలుదేరారు. సీతగొంది పరిసరాల్లో రోడ్డు మరమ్మ తులు జరుగుతున్న ప్రాంతం గుండా వెళ్తుండగా, వెనుక నుంచి వేగంగా దూసు కొచ్చిన లారీ వీరి బైక్ ను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సాయి తలకు తీవ్ర గాయాలై ఘటనా స్థలంలోనే మృతి చెందగా, గాయప డిన ఓంకార్‌ను స్థానికులు రిమ్స్ ఆస్పత్రికి తరలించారు. పండుగ వేళ సంతోషంగా షాపింగ్ కు బయలుదేరిన యువ జవాన్ రోడ్డు ప్ర మాదంలో విగతజీవిగా మా రడంతో జామిడి గ్రామంలో, కుటుంబ సభ్యుల్లో తీవ్ర విషాదం అలుముకుంది ఈ మేరకు గుడి హత్నూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

కూచిపూడి సర్టిఫికేట్ కోర్సులో ఫస్ట్ క్లాస్ మార్కులతో బాల కేంద్రం చిన్నారుల ఉత్తీర్ణత



ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 4,(ప్రజా జ్యోతి) స్థానిక జిల్లా బాల కేంద్రంలో గత నాలుగు సంవత్సరాల కూచిపూడి నృత్యం సర్టిఫికేట్ కోర్స్ థియరీ, ప్రాక్టిక ల్‌లో నాట్య తపస్వి జాతీయ స్థాయి కళాకారుడుబాలకేంద్రం పర్యవేక్షకులు మిట్టురవి, మాస్టర్ దత్తు దగ్గర శిక్షణ పొందిన పన్నా ల లాస్య శాంతి నగర్ స్వరూప శ్రీనివాస్ దంపతుల కుమార్తె అలాగే పొలాజి ఉమారాణి, చంద్రకళ, రాజేందర్ కుమార్తె న్యూ హౌసింగ్ బోర్డ్ కాలనీ, దర్శనాల శ్రీ వాణి, అమ్మక్క, రాము దంపతుల కుమార్తె రాంపూర్ వీరు ముగ్గు రు సురవరం ప్రతాప రెడ్డి తెలుగు యూనివర్సిటీ హైద్రాబాద్ నుండి 2026 సంవత్స రం జూన్ నెలలో తెలుగు యూ నివర్సిటీలో థియరీ, ప్రాక్టి కల్ పరీక్షలు రాశారు. నిన్న వెలువడిన యూని వర్సిటీ ఫలితాల్లో ఫస్ట్‌క్లాస్ మార్కులతో ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఇది తెలిసిన బాలకేంద్రం అభి వృద్ధి, తల్లిదండ్రుల సంఘం బాధ్యులు, బాల కేంద్రం సిబ్బంది చిన్నా రులను అభినందించారు. అని బాల కేంద్రం పర్యవేక్షకులు మిట్టు రవి తెలిపారు.

భూముల లీసర్వే ప్రక్రియను వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ రాజర్షిషా



ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 4,(ప్రజా జ్యోతి) జిల్లాలోని నార్నూర్ మండ లంలో కొనసాగుతున్న సమ గ్ర భూముల రీ-సర్వే, ఎన్ మెంట్ సర్వే పనులను మరింత వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. బుధవారం నార్నూర్ మండలంలోని గంగాపూర్ (జి) గ్రా మంలో రీసర్వే పక్రియను ఉట్నూర్ సబ్ కలెక్టర్ ప్రణయ్ కుమార్ తో కలిసి ఆయన క్షేత్ర స్థాయిలో పరిశీలించి అధికారులకు దిశనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూముల రీసర్వే పక్రియను వేగవం తం చేయాలని అధికారుల ను ఆదేశించారు. గంగాపూ ర్, మాదాపూర్, ఖైర్దట్వా, సోనాపూర్ గ్రామాల్లో రీ-సర్వే ప్రక్రియను తలపెట్టగా, ప్రస్తుతం గంగాపూర్ పరిధిలో సర్వే పనులు ముమ్మరంగా సాగుతున్నాయన్నారు. ఈ రీ-సర్వేలో భాగంగా ఇప్పటివరకు 6 కిలోమీటర్ల మేర హద్దుల గుర్తింపు పూర్తయిందనీ తెలిపారు. ఈ ప్రక్రి యలో భాగంగా కలెక్టర్ స్వ యంగా గంగాపూర్ గ్రామంలోని సర్వే నంబర్ 2 భూ ములను, గ్రామ కంఠాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రోవర్ పరికరం పని విధానం, బౌండరీ హద్దులు ఎలా నిర్ధారించారు, డేటా ఫీడిం గ్ సక్రమంగా జరుగుతుందా లేదా అనే అంశాలను ప్రత్యక్షంగా పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు అందజేశారు. ప్రభుత్వ భూ ములకు తొలి ప్రాధాన్యత నిచ్చి సర్వే పూర్తి చేసి, అన్ని వివరా లు డేటాను జాగ్రత్తగా సేవ్ చేసుకోవాలని స్పష్టం చేశారు.ఈ ప్రక్రియలో ఉట్నూర్ సబ్ కలెక్టర్ ప్రణయ్ కుమార్, తహసిల్దార్ రాజ లింగు, ఎంపిడిఓ పుల్లయ్య, సర్పంచ్ ఉష, డిప్యూటీ ఇన్స్పెక్టర్ జయరాం, సర్వేయర్లు, ఇతర అధికారులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

కాగజ్‌నగర్‌లో పౌర సంబంధాల శాఖ లీగల్ మెట్రాలజీ అధికారుల మున్సిపల్ అధికారుల సంయుక్త అకస్మిక తనిఖీలో

గోల్ బజార్ లోని పలు బియ్యం దుకాణాలు రిటైల్ స్టోర్ లో నిబంధనల ఉల్లంఘన గుర్తించి

ప్రముఖ వ్యాపారులు వ్యాపార సంస్థలపై కేసులు నమోదు:

వినియోగదారులను మోసం చేస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు

క్రిమినల్ చర్యలు తప్పవని హెచ్చరించిన:-

డిసిఎస్ఓ వాజిద్ అలీ, ఎన్ఫోర్స్ మెంట్ డిటి రాజ్ కుమార్, లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్ అజిత్ పాషా:







నవంబర్ 4,సిర్పూర్-టి కానిస్టేన్సి కరస్పాండెంట్ ప్రజాజ్యోతి: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)నియోజక వర్గంలోని సిర్పూర్ కాగజ్‌నగర్ గోల్ బజార్‌లో పౌర సంబంధాల శాఖ లీగల్ మెట్రాలజీ శాఖ, తునికలు ఉకొలతలు మున్సిపల్ శాఖ సంయుక్త అకస్మిక తనిఖీ లోభాగంగా అధికారులు పలు కిరాణా దుకాణాలు, రిటైల్ షాప్ లలో తనిఖీలు చేపట్టారు.తనిఖీల్లో కొన్ని దుకాణాల్లో 26 కిలోలుగా ముద్రించిన బియ్యం బస్తాల్లో 25 కిలోల బియ్యం మాత్రమే ఉన్నట్లు, తూనికలు, కొలతలు అదేవిధంగా లైసెన్సు లకు సంబంధించిన నిబంధనల ఉల్లంఘనలు గుర్తించారు. ఈ నేపథ్యంలో సతీష్ కిరాణా,,వైద్య రవి కుమార్ కిరాణా,బుక్క రాములు కిరాణా, పండరినాథ్ దుకాణా లపై చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు అధికారులు తెలిపారు. అదేవిధంగా, కాగజ్‌నగర్‌లోని రిలయన్స్ స్మార్ట్ పాయింట్‌లో కూడా తనిఖీలు నిర్వహించగా, తూనిక యంత్రంలో (కాంటా) వ్యత్యాసాలు గుర్తించినట్లు,ఈ మేరకు లీగల్ మెట్రాలజీ శాఖ అధికారులు కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను బియ్యం దుకాణాల యజమానులు మరియు వ్యాపార సంస్థలు తప్పనిసరిగా పాటిస్తూ వినియోగ దారులకు సహకరించాలని కోరారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం తగిన చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు.ఈ తనిఖీల్లో డీసీఎస్ఓ వాజిద్ అలీ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహసీల్దార్ రాజ్‌కుమార్, లీగల్ మెట్రాలజీ ఇన్‌స్పెక్టర్ అజీజ్ పాషా మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టం ద్వారా కోరిన సమాచారాన్ని దాచిన కార్యదర్శి పై చట్టరీత్య చర్యల కొరకు రాష్ట్ర సమాచార కమిషనర్ కు 2వ అప్పీల్ చేసిన

సమాచార హక్కు చట్టం-2005 ఆక్రివిటీ సొసైటీ జిల్లా అధ్యక్షులు జాదవ్ విజయ్ కుమార్



నవంబర్4,సిర్పూర్-టి నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా లింగాపూర్ గ్రామానికి చెందిన సమాచార హక్కు చట్టం అక్రివిటీ సొసైటీ జిల్లా అధ్యక్షులు జాదవ్ విజయ్ కుమార్ మాట్లాడుతూ. సహ చట్టం నిబంధనలను ఉల్లంగిస్తూ, కార్యాలయంలో రికార్డులు ఉన్నప్పుడుకి కావాలనే సమాచారాన్ని దాచిపెట్టిన మామిడి పల్లి,లింగాపూర్,చిన్న దంపూర్ పంచాయతీ అధికారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ హైదరాబాద్ లోని తెలంగాణా రాష్ట్ర సమాచార కమిషనర్ కు సమాచార హక్కు భవన్ లో 2వ అప్పీల్ దాఖలు చేశానని అన్నారు.గతం లో పంచాయతీ రికార్డ్ లకు సంబంచిన పూర్తి సమాచారం కోరుతూ సంబందించిన పంచాయతీ కార్యదర్శి పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారి కు ఆర్టిఐ దరఖాస్తు సమర్పించి నప్పటికీ చట్ట ప్రకారం 30 రోజులో ఇవ్వాల్సిన సమాచారాన్ని సదరు అధికారులు ఇవ్వక పోవడంతో మండల అభివృద్ధి అధికారి కు మొదటి అప్పీల్ చేసుకోవడం జరిగిందని అన్నారు.

చేసుకున్నానని అన్నారు మొదటి అప్పీల్ విచారణలో పంచాయతీ కార్యదర్శి రికార్డ్ లు ఇవ్వడానికి నిరాకరించారని అన్నారు.పై అధికారులు

తప్పులు ఉన్నాయని గుర్తించారు.చట్ట ప్రకారం పౌరులకు ఇవ్వాల్సిన సదరు సమాచారాన్ని అధికారి నిబంధనలు బేఖాతారు చేస్తూ సహ చట్ట సమాచారాన్ని తిక్కిపెటేసారు,మొదటి అప్పీల్ అధికారి సైతం సమాచారాన్ని బేఖాతరు చేస్తూ చట్టాన్ని ఉల్లంఘించిన సంబంధిత అధికారుల పై సమాచార హక్కు చట్టం సెక్షన్ 20(1) ప్రకారం కఠినమైన చట్టరీత్యా చర్యలు తీసుకొని జరిమానా విధించాలని అదే విధంగా తను కోరిన పూర్తి సమాచారాన్ని ఎలాంటి రుసుము లేకుండా ఉచితంగా సమాచారాన్ని ఇప్పించాలని సమాచార హక్కు చట్టం తెలంగాణ రాష్ట్ర కమిషనర్ కు తెలంగాణ భవన్ లో 2వ అప్పీల్ చేసుకున్నా నని తెలిపారు.పౌరుల హక్కులను కలరస్తున్న ఈలాంటి అధికారులపై కమిషనర్ కఠినమైన చర్యలు తీసుకోవాలని దరఖాస్తులో పేర్కొనడం జరిగిందని సమాచార హక్కు చట్ట అక్రివిటీ సొసైటీ కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు జాదవ్ విజయ్ కుమార్ తెలిపారు.

కేరమేరి ఎంపీడీవో సాయిరాం కు సర్పంచుల ఘన సన్మానం

మండలం అభివృద్ధికి సహకరించాలని కొరుతూ ..

వెంటనే సమస్య పరిష్కారం: సాయిరాం



కేరమేరి నవంబర్ 4ప్రజా జ్యోతి కెరమెరి మండల పరిషత్ అభి వృద్ధి అధికారిగా (ఎంపీడీవో) నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సాయిరాంను మండలంలోని 31 గ్రామ పంచాయతీల సర్పంచు లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల కార్యాల యంలో ఆయనకు శాలువా కప్పి, పూలమాలతో అభినందనలు తెలిపారు. సర్పంచులు మాట్లాడుతూ మండలంలో గత కొంతకా లంగా ఎంపీడీవో లేకపోవడంతో అభివృద్ధి పనులకు ఆటంకాలు ఎదురయ్యాయని పేర్కొన్నారు. నూతన అధికారి బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో గ్రామాల్లో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రజలకు అందే లా చర్యలు తీసుకోవాలని కోరారు. మండల అభివృద్ధికి తమవం తు సహకారం అందిస్తామని తెలిపారు.ఎంపీడీవో సాయిరాం మా ట్లాడుతూ మండలంలోని గ్రామాల సమస్యలను గుర్తించి పరిష్కా రానికి ప్రాధాన్యమిస్తానని చెప్పారు. సర్పంచులు, ప్రజాప్రతి నిధులు, అధికారుల సమన్వయంతో మండల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ప్రజాప్రతిని ధులు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మద్యం మహమ్మారికి మరో ప్రాణం బలి

క్రిష్టాపూర్‌లో పురుగుల మందు తాగి వ్యక్తి మృతి



జైపూర్, నవంబర్ 4: ప్రజా జ్యోతి మద్యం వ్యసనం ఓ కుటుంబంలో తీరని విషాదాన్ని నింపింది.అతి గా మద్యం సేవిస్తూ ఆరోగ్యం దెబ్బతినడంతో జీవితంపై విరక్తి చెందిన ఓ వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డా డు. జైపూర్ మండలం క్రిష్టాపూర్ గ్రామానికి చెందిన సముద్రాల రాకేశ్ (30) కొంతకాలంగా మద్యానికి బానిసై బుధవా రం ఉదయం సుమారు 11.30 గంటల సమయంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగాడు.విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు వెంటనే అతని బావ అవినాశ్‌కు సమాచారం అందించారు. ఆయన అక్కడికి చేరుకుని రాకేశ్‌ను ఆటోలో మంచిర్యాల ఆసుపత్రికి తరలిస్తుండగా మందమర్రి రోడ్డు సర్కిల్ వద్ద 108 అంబులెన్స్ ఎదురైంది. అంబులెన్స్ సిబ్బంది పరీక్షించగా అప్పటికే రాకేశ్ మృతి చెందినట్లు నిర్ధారించారు. భర్త మృతిపై ఎలాంటి అనుమానాలు లేవని, జీవితంపై విరక్తితోనే ఈ ఘటనకు పాల్పడినట్లు మృతుడి భార్య సముద్రాల లావణ్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు మేరకు జైపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. చేతికొచ్చిన వయసులో రాకేశ్ మృతి చెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీర వుతున్నారు.

కేసీఆర్ ఉన్నప్పుడే ప్రతీ దండారి ఉత్సవాలకు రూ. 10 వేలు

80 సంవత్సరాల స్వాతం త్ర్య భారతదేశంలో ఆదివాసులని గుర్తించింది ఏకైక నాయకుడు కేసీఆర్

ఆదివాసుల సంస్కృతి కాపాడడానికి రూ. 12 కోట్లతో జోడేఘాట్‌లో మ్యూజియం ఏర్పాటు చేసింది కేసీఆర్

దండారి ఉత్సవాల్లో పాల్గొన్న భోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్





సిరికొండ, నవంబర్ 4,(ప్రజా జ్యోతి) కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే దండారి ఉత్సవాలకు రూ 10,000 వేలు ఆర్థి క సహాయం అందించడం జరిగిందని, 80 సంవత్సరాల స్వాతంత్ర భారత దేశంలో ఆదివాసులను గుర్తించింది ఏకైక నాయకుడు కేసీఆర్ అని ఆయన పేర్కొన్నారు.సిరికొండ మండలంలోని రాయిగూడ గ్రామంలో బుధవారం రాత్రి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పర్యటించా రు. గ్రామంలో ఆదివాసుల సాంప్రదాయంగా దీపావళి పండుగ సందర్భంగా నిర్వహించిన దండారి ఉత్సవాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడు తూ కేసీఆర్ సి ఎంగా ఉన్నప్పుడు ప్రతీ దండారి ఉత్సవాలకు రూ.10 వేలు అందించి ఆదివాసుల సంతోషాల్లో ఉత్సవాల్లో భాగ మయ్యేవారని అన్నారు. ఆదివాసులు వెనక ఉండకూడదు, వారి గ్రామంలో వారి దేరాజ్యం నడవాలి అన్న కళ మావనాటే మావరాజ్ ను సాకారం చేసి వారి గ్రామంలో వారిదే రాజ్యంగా వారినే సర్పంచ్ చేశారని అన్నారు గ్రామస్తులు దండారి షెడ్డు నిర్మించివ్వాలని కోరారు, కచ్చి తంగా దండారి షెడ్డు నిర్మా ణానికి కృషి చేస్తానని అన్నారు. కేసీఆర్ శిష్యుడిగా మీ దండారికి రూ. 11 వేలు అందిస్తానాని తెలిపారు. కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొ న్నారు.

కాగజ్ నగర్ రైల్వే స్టేషన్ లైఫ్ లైన్ ఎక్స్ ప్రెస్ వద్ద వైద్య సేవలు అందిస్తున్న వైద్య సిబ్బందికి పేషెంట్లకు

సిర్పూర్(టి)ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ రావు ఆధ్వర్యంలో గత 26 రోజుల నుండి అన్నదానం




నవంబర్ 4, సిర్పూర్ టి కానిస్టెన్సీ కరస్పాండెంట్ ప్రజాజ్యోతి: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)నియోజక వర్గంలోని సిర్పూర్ కాగజ్‌నగర్ పట్టణంలోని రైల్వే స్టేషన్ వద్ద వైద్య సేవలు అందిస్తున్న లైఫ్ లైన్ ఎక్స్‌ప్రెస్ వైద్య సిబ్బందికి, పేషెంట్లకు, రైల్వే స్టేషన్ ప్రయాణి కులకు గత 26 రోజుల నుండి సిర్పూర్(టి) ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహిస్తున్నారు.

ఆదిలాబాద్‌లో బీఆర్ఎస్‌కు భారీ బలం



కాంగ్రెస్, బీజేపీ నుంచి 50 మంది చేరిక

మాజీ మంత్రి జోగు రామన్న నాయకత్వానికి మద్దతుగా కేటీఆర్ సమక్షంలో బీఆర్ ఎస్‌లో చేరిన పలువురు ముఖ్య నాయకులు, యువజన నాయకులు



ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 4,(ప్రజా జ్యోతి) మాజీ మంత్రి, బీఆర్ఎస్ పా ర్టీ ఆదిలాబాద్ జిల్లానాయ కుడు జోగు రామన్న నాయ కత్వాన్ని బలపరుస్తూ ఆదిలాబాద్ జిల్లాలో రాజకీయ సమీకరణాలు మారుతు న్నాయి. ఇటీవల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు భార్గవ్ దేశ్‌పాండే బీఆర్ఎస్ పార్టీలో చేరగా, ఆయనతో పాటు మరికొందరు నాయ కులు బుధవారం హైదరా బాద్‌లోని తెలంగాణ భవ న్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రె సిడెంట్ కేటీఆర్ సమక్షంలో గులాబీ కండువా కప్పు కు న్నారు. కాంగ్రెస్ పార్టీకి చెంది న ముఖ్య నాయకులు, యూ త్ కాంగ్రెస్ నాయకు లతో పాటు బీజేపీ నాయ కులు, వివిధ సంఘాల ప్రతి నిధులు కలిపి సుమారు 50 మంది బీఆర్ఎస్ పార్టీలో చే రారు. ఈ కార్యక్రమంలో పీ ఏసీఎస్ డైరెక్టర్ భూతం శ్రీ నివాస్, డీసీసీ వైస్ ప్రెసిడెం ట్ దీపక్ రావు, ఏఎంసీ డై రెక్టర్ నవీన్ రెడ్డి, టౌన్ యూ త్ ప్రెసిడెంట్ బండి నరసిం హాచారి, బేల మండల ఎక్స్ ప్రెసిడెంట్ దినేష్ గౌడ్, టౌన్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ రజనీ రెడ్డి, బీజేపీ జనరల్ సెక్రటరీ రాసం రాజు, పద్మ శాలి సంఘం రాష్ట్ర వైస్ ప్రె సిడెంట్ విట్టల్ తదితరుల తో పాటు సుమారు 50 మంది యువజన నాయ కులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా నూతనంగా పార్టీలో చేరిన నాయకులు మాట్లాడు తూ ఆదిలాబాద్ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలని పిలుపు నిచ్చారు. మాజీ మంత్రి జోగు రామన్న వంటి బలమైన నాయకుడి నాయకత్వంలోనే ఆదిలాబాద్ జిల్లాలో అభివృద్ధి సాధ్యమైందని పేర్కొన్నారు.రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై జోగు రామన్న నిరంతరం పోరాటాలు, ధర్నాలు, నిరసన కార్యక్రమాలు చేపడుతూ రైతులకు అండగా నిలుస్తు న్నారని కొనియాడారు. ప్రజా సమస్యలపై ఆయన చే స్తున్న పోరాటాలకు మద్ద తుగా నిలుస్తూ పార్టీ బలో పేతానికి కృషి చేస్తామని స్పష్టం చేశారు.రాబోయే రోజుల్లో ప్రతి ఒక్కరూ ఐక్యం గా ముందుకు సాగుతూ కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ ఆదిలాబాద్ జిల్లాలో గులాబీ జెండాను మరింత బలంగా నిలబెట్టాలని వారు పిలుపునిచ్చారు.

64 మందికి ఉచితంగా షుగర్, బీపీ పరీక్షలు

ప్రజారోగ్య పరిరక్షణే లక్ష్యంగా లయన్స్ క్లబ్ సేవలు



చెన్నూరు నియోజకవర్గం, నవంబర్ 4 (ప్రజాజ్యోతి): గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలను చేరువ చేయాలనే లక్ష్యంతో లయన్స్ క్లబ్ ఆఫ్ చెన్నూర్ ఆధ్వర్యంలో అక్కెపెల్లి గ్రామంలో ఉచిత వైద్య పరీక్షల శిబిరాన్ని నిర్వహించారు. బుధవారం గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో నిర్వహించిన ఈ శిబిరంలో 64 మందికి షుగర్, బీపీ, పల్స్ పరీక్షలు చేశారు. ఉదయం 6 గంటల నుంచి 9 గంటల వరకు కొనసాగిన ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్థులు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. షుగర్, బీపీ స్థాయిలు అధికంగా ఉన్నవారికి ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు. క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడంతో పాటు ఆహారపు అలవాట్లు, జీవనశైలిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ చెన్నూర్ అధ్యక్షుడు లయన్ నిమ్మల సాగర్, జోన్ చైర్‌పర్సన్ లయన్ జూడి తిరుపతి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఆరోగ్య సేవలను అందుబాటులోకి తీసుకురావడం, వ్యాధులను ముందుగానే గుర్తించేలా అవగాహన కల్పించడం తమ క్లబ్ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ప్రజారోగ్య పరిరక్షణకు సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లయన్ నిమ్మల విశాల, లయన్ బొల్లంపల్లి నాగరాజా గౌడ్, పడమటింటి కృష్ణమూర్తి పాల్గొన్నారు. గ్రామ ఉపసర్పంచ్ రాతిపల్లి రమేష్, వార్డు సభ్యులు చెడెంక లింగమ్మ, నల్లగంట శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ శీడం పోశం, డీలర్ రమేష్, ఆదివాసీ జిల్లా అధ్యక్షుడు చెడెంక మాంతయ్య తదితరులు సహకరించారు. గ్రామస్థులు పాల్గొన్నారు.

గిరిజనుల సమస్యల పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేయాలి







జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్

ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 4,(ప్రజా జ్యోతి) గిరిజనుల సమస్యల పరిష్కారానికి అధికారులు ప్ర జాప్రతినిధులు సమిష్టిగా కృషి చేయాలని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్ అన్నారు.జిల్లాలో అమరజీవి కుంరంసూరు 29 వ వర్ధంతి వేడుకలను ఐటీడీఏ ఆధ్వర్యంలో బుధవారం ఉట్నూర్ మండలం కొలంగూడ గ్రామంలో అత్యంత ఘనంగానిర్వహించారు. ఈ కార్యక్రమానికి జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్, ఎంపీ గోడం నగేష్, జిల్లా కలెక్టర్ రాజర్షిషా, ఐటీడీఏ పీవో మంద మకరందు, సబ్ కలెక్టర్ ప్రణయ్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజర య్యారు. ఈ సందర్భంగా అతిథులు కుంరం సూరు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జాతీ య ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్ మాట్లాడు తూ గిరిజనులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారం కోసం అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక చొరవ చూపాలని పిలుపు నిచ్చారు. భూ సమస్యలు అటవీ హక్కుల గుర్తింపునకు సంబంధించి కోర్ ఏరియాలు, భూమి కేటాయిం పులు, అటవీ ప్రాంత హక్కు లపై అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి తగిన నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. రెవెన్యూ, ఫారెస్ట్, ట్రైబల్ వెల్ఫేర్ శాఖల అధి కారులు అందరూ సమన్వ యంతో పనిచేసి గిరిజన బిడ్డలకు సకాలంలో న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు. గిరిజనులు తమకు లభించిన చట్టపరమైన హక్కులను, కోర్టుల ద్వారా లభించే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లాలో కొలమ్ జాతికి చెందిన సుమారు 7,000 కుటుంబాలు ఉన్నాయని, 9 శాఖల ద్వారా పీఎం జన్మన్ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. సంక్షేమ పథకాలు అర్హు లైన ప్రతి గిరిజనుడికి అందేలా అధికారులు క్షేత్రస్థాయిలో పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఇండ్ల నిర్మాణాలు, పోడు భూ ముల సమస్యలు, అలాగే ఆర్‌వోఎఫ్‌ఆర్ చట్టంలోని కొలమ్, నివాసం, కమ్యూ నిటీ అనే మూడు రకాల హక్కులపై ప్రత్యేక దృష్టి సారించామని, త్వరలోనే అర్హులైన వారికి తగిన ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు వెల్లడించారు. గిరిజనులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్త కుండా జిల్లా కేంద్రంలో ప్రత్యేక ఆధార్ సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేశామని, విద్యా ర్థులు విద్య, ఉద్యోగ రంగా ల్లో మరింత ముందుకు రావాలని ఆకాంక్షించారు. ఎంపీ గోడం నగేష్ మాట్లాడుతూ మహనీయుల ఆశయాలను అనుసరించాలని, వాటిని భావితరాలకు అందజేసే బాధ్యత మనందరిపై ఉం దన్నారు. యువత చెడు వ్యసనాల బారిన పడకుండా చదువుపై శ్రద్ధ వహించి ఉన్నతంక స్థిరపడాలని సూ చించారు. ఐటీడీఏ పీవో మంద మకరందు మాట్లాడు తూ, ఐటీడీఏ ద్వారా అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ, అభివృద్ధి పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఉపాధి కూలీలకు రావలసిన బకాయిల కోసం సంబంధిత అధికారులతో మాట్లాడటం జరిగిందని, త్వరలోనే బకాయిలు చెల్లించేలా చర్యలు తీసుకుంటా మని తెలిపారు. గతంలో ఉ పాధి పనుల దినాలు తక్కు వగా ఉన్నప్పటికీ ప్రస్తుతం మెరుగైన అవకాశాలు అందుబాటులో ఉన్నాయని, గ్రా మాల్లో ప్రతి కుటుంబం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఐటీడీఏ అధికారులు, రెవెన్యూ, ఫారెస్ట్, ట్రైబల్ వెల్ఫేర్ శాఖల అధికారులు, సంఘ నాయకులు, కొలమ్ కుల బాంధ వులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొ న్నారు.

గిరిజన ప్రాంతాల ఆసుపత్రుల్లో వైద్య సేవలను మరింత బలోపేతం చేయాలి

ఆసుపత్రుల నిర్వహణ, వైద్యుల నియామకం, వైద్య పరికరాల కల్పనపై సమగ్ర సమీక్ష

ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కె. హారిక, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి మంద మకరందు

ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 4,(ప్రజా జ్యోతి) గిరిజన ప్రాంతాల్లోని ఆసుప త్రుల్లో వైద్య సేవలను మరింత మెరుగుపరిచి, గిరిజన ప్ర జలకు నాణ్యమైన వైద్యాన్ని అందుబాటులోకి తీసుకురా వాలని ఆసిఫాబాద్ జిల్లా క లెక్టర్ కె. హారిక, సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి మంద మకరందు సూచించారు.బుధవారం గిరిజన ప్రాంతాల్లోని ఆసుపత్రుల నిర్వహణ, వైద్య సిబ్బంది నియామకాలు, బడ్జెట్ కేటాయింపులు, ఖర్చులు, వైద్య పరికరాల లభ్యత, ఆసుపత్రుల అభివృద్ధి పనులు తదితర అంశాలపై అధికారులతో సమగ్రంగా సమీక్ష నిర్వహించారు.ఈ సం దర్భంగా ఆసుపత్రుల వారీగా మంజూరైన కేడర్ బలం, ప్రస్తుతం విధులు నిర్వహిస్తు న్న వైద్యులు, ఇతర సిబ్బంది వివరాలు, ఖాళీగా ఉన్న పోస్టుల స్థితిగతులను సమీక్షించారు. వైద్య సిబ్బంది కొరత కారణంగా రోగులకు వైద్య సేవల్లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. అదేవిధంగా ఆసుపత్రులకు కేటాయించి న బడ్జెట్, ఇప్పటివరకు చేసిన ఖర్చులు, మిగిలి ఉన్న నిధుల వివరాలను పరిశీలించారు. కొత్తగా ప్రతిపా దించిన అభివృద్ధి పనులు, ఇప్పటికే మంజూరైన పనులు, వాటి అమలు పురోగ తి, ఆసుపత్రుల నిర్మాణ పనుల ప్రస్తుత పరిస్థితిని స మీక్షించి, పనులను నిర్దిష్ట సమయంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఆసుపత్రుల్లో అవసరమైన వైద్య పరికరాలను గుర్తించి, వాటిని సమకూర్చేందుకు ప్ర తిపాదనలు సిద్ధం చేయాలని తెలిపారు. ఆసుపత్రుల నిర్వహణ సజావుగా సాగడంతో పాటు, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో వైద్యుల కొరతను అధిగమించేందుకు 'యు కోట్ విపేవిధా నంలో వైద్యులను నియమించుకునే అంశంపై ప్రత్యేకంగా చర్చించారు. ఈ విధానంలో వైద్యులు తమకు ఆమోదయోగ్యమైన పారితోషికాన్ని ప్రతిపాదిస్తే, దానికి అనుగుణంగా చెల్లిం పులు జరిపి గిరిజన ప్రాంతాల్లో వైద్య సేవలు అందించేలా కార్యాచరణ రూపొందించడంపై సమీక్షించారు. గిరిజన ప్రాంతాల్లో నివసించే



ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, మారుమూల ప్రాంతాల ప్రజలకు సైతం వైద్య సేవలు సులభంగా అం దుబాటులో ఉండేలా ఆసుపత్రుల పనితీరును మెరు గుపరచాలని కలెక్టర్, ప్రాజెక్టు అధికారి సూచించారు.గిరిజన ప్రాంతాల్లోని ఆసుప త్రులను మరింత సమర్థవం తంగా నిర్వహించడం, వైద్య సిబ్బంది కొరతను అధిగ మించడం, అవసరమైన వై ద్య పరికరాలు, మౌలిక స దుపాయాలు కల్పించడం ద్వారా గిరిజన ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే సమీక్ష సమావేశం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.

మార్కింగ్ చేసినా భవనాన్ని తొలగించకుండా పిల్లర్ కిందే తవ్వకాలా?

డ్రైనేజీ పనుల్లో అధికారుల నిర్లక్ష్యం.. భవన భద్రతతో చెలగాటమా?

మార్పింగ్ ప్రకారం డ్రైనేజీకి అడ్డుగా ఉన్న భవనాన్ని ముందస్తుగా తొలగించాల్సిన బాధ్యత అధికారులపై ఉంది:

కానీ ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోకుండా ఏకంగా ఇంటి పిల్లర్ కింది నుండి మట్టిని తవ్వడం ఎంత వరకు సమంజసం

సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ముంజం ఆనంద్ కుమార్:

నవంబర్ 4,సిర్పూర్-టి కానిస్టెన్సీ కరస్పాండెంట్ ప్రజాజ్యోతి: కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)నియోజక వర్గంలోని సిర్పూర్ కాగజ్నగర్ మున్సి పాలిటీ పరిధిలో అధికారులు చేపడుతున్న ప్రధాన డ్రైనేజీ నిర్మాణ పనులు నిర్లక్ష్యానికి నాణ్యత లోపాలకు అద్దం పడుతున్నాయి సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ముంజం ఆనంద్ కుమార్ విమర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ... అధికారులు చేపడుతున్న ప్రధాన డ్రైనేజీ నిర్మాణ పనులు తీవ్ర నిర్లక్ష్యానికి, నాణ్యతా లోపాలకు అద్దం పడుతున్నాయి. డ్రైనేజీ నిర్మాణానికి సంబంధించి ముందు గానే మార్కింగ్ చేసి నప్పటికీ, ఆ మార్కింగ్ ప్రకారం డ్రైనేజీకి అడ్డుగా ఉన్న భవనాన్ని ముందస్తుగా తొలగించాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. కానీ అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోకుండా, ఏకంగా ఇంటి పిల్లర్ కింద నుంచి మట్టిని తవ్వడం ఎంత వరకు సమంజసం? మార్కింగ్ చేసిన సమయంలోనే భవనం అడ్డుగా ఉందని గుర్తించి నప్పుడు, నిబంధనల ప్రకారం సమస్యను పరిష్కరించాల్సింది పోయి,భవనం పునాదుల కింద తవ్వకాలు చేపట్టడం అధికారుల పనితీరుకు నిదర్శనంగా కనిపిస్తోంది. ఇలాంటి తవ్వకాల వల్ల భవనం పునాదులు బలహీన పడి భవిష్యత్తులో ప్రమాదం జరిగే అవకాశం ఉందని అన్నారు.ఒకవేళ ఏదైనా ప్రమాదం జరిగితే దానికి బాధ్యత ఎవరు వహిస్తారని? ప్రశ్నించారు.ముందస్తు ప్రణాళిక లేకుండా పనులు చేపట్టిన అధికారులు బాధ్యత నుంచి తప్పించు కుంటారా? ప్రజల సౌకర్యార్థం చేపట్టాల్సిన అభివృద్ధి పనులు ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు ముప్పు కలిగించే విధంగా ఉండకూడదని అన్నారు. డ్రైనేజీ నిర్మాణంలో అడ్డంకులు ఎదురైనప్పుడు సాంకేతిక నిపుణుల సూచనలతో, నిబంధనల ప్రకారం పరిష్కరించాలని అన్నారు. అంతేగానీ ఇంటి పిల్లర్ల కింద తవ్వకాలు చేపట్టి భవన భద్రతను ప్రశ్నార్థకం చేయడం సరైన విధానం కాదని దుయ్యబట్టారు. అదేవిధంగా డ్రైనేజీకి ముందు భాగంలో ఎలాంటి షెడ్లు, అక్రమ నిర్మాణాలు లేదా ఇతర అడ్డంకులు ఏర్పడ కుండా మున్సిపల్ అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.డ్రైనేజీ నిర్మాణం పూర్తయ్యేలా అవసరమైన స్థలాన్ని నిబంధనల ప్రకారం సిద్ధం చేయాలని అన్నారు. ముందుగా చేసిన డ్రైనేజీ మార్కింగ్ ప్రకారం భవనం అడ్డుగా ఉన్న విషయంపై అధికారులు వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఇంటి పిల్లర్ కింద చేపట్టిన తవ్వకాలపై తక్షణమే సాంకేతిక విచారణ జరపాలని అన్నారు.భవన భద్రతను ఇంజనీరింగ్ అధికారులు క్షేత్రస్థాయి లో పరిశీలించి, అవసరమైన



రక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు.డ్రైనేజీకి అడ్డుగా ఉన్న నిర్మాణా లను చట్టబద్ధమైన ప్రక్రియ ద్వారా పరిష్కరించాలని అన్నారు.పనుల్లో నిర్లక్ష్యం వహించిన అధికారులు,కాంట్రాక్టర్ల బాధ్యతను నిర్ధారించి చర్యలు తీసుకోవాలని అన్నారు.మిగిలిన డ్రైనేజీ పనులను నాణ్యతా ప్రమాణా లతో, ముందస్తు ప్రణాళికతో పూర్తి చేయాలని సూచించారు ఇకనైనా మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యాన్ని వీడి ప్రజాధనంతో చేపడుతున్న అభివృద్ధి పనులను నాణ్యతతో పూర్తి చెయ్యాలని అన్నారు. ఫోటోల్లో కనిపిస్తున్న పనుల తీరును చూస్తే అభివృద్ధి పనులు ఇలా కూడా చేస్తారా? అనే ప్రశ్న ప్రజల్లో తలెత్తుతోంది. మార్కింగ్ చేసినప్పటికీ ముందస్తు చర్యలు తీసుకోకుండా పిల్లర్ కిందే తవ్వకాలు చేపట్టడం అధికారుల పనితీరుపై అనేక అనుమానాలకు తవిస్తుందని అన్నారు తక్షణమే ఉన్నతా అధికారులు స్పందించి వెంటనే విచారణ జరిపి, భవన భద్రతకు ముప్పు కలగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ముంజం ఆనంద్ కుమార్ తెలిపారు.లేనిపక్షంలో ఈ సమస్యపై ప్రజలను సమీకరించి ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

12 ఏళ్లుగా నీటికి నోచుకోని 300 ఎకరాలకు సాగునీరు అందేలా కృషి చేసిన

కాగజ్నగర్ మాలి సంఘం జనరల్ సెక్రెటరీ వసాకే హన్మంతు కు రైతుల ఘన సన్మానం

నవంబర్ 4,సిర్పూర్-టి కానిస్టెన్సీ కరస్పాండెంట్ ప్రజాజ్యోతి: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)నియోజక వర్గంలోని సిర్పూర్ కాగజ్‌నగర్ మండలం కోసిని గ్రామపంచాయతీ పరిధిలోని కోతులకుంట ప్రాంతంలో సుమారు 300 ఎకరాల వ్యవసాయ భూములకు గత12 సంవత్సరాలుగా నీటిని అందించే చిన్న కాలువలు సక్రమంగా లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సాగునీరు అందక పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొంది.ఈ సమస్యను గుర్తించిన కాగజ్‌నగర్ మండల మాలి సంఘం జనరల్ సెక్రెటరీ వసాకే హన్మంతు సంబంధిత అధికారులతో పలుమార్లు మాట్లాడి, 300 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందేలా ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఆయన కృషితో రైతులకు సాగునీరు అందడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కోసిని గ్రామ సర్పంచ్ వసాకే పుల్లబాయి, గ్రామ రైతులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు కలిసి వసాకే హన్మంతును ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతులు మల్లికార్జున్, రవి, రామయ్య, రవీందర్, శ్రీనివాస్, మోతిరావు, నవీన్, మమత, సుశీల, మోదంపూరి శంకర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.12 ఏళ్లుగా ఎదురుచూస్తున్న సాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేసిన హన్మంతుకు రైతులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.రైతుల కష్టాన్ని తన కష్టంగా భావించి, పంటలకు నీరందేలా కృషి చేయడం అభినందనీయమని గ్రామస్తులు కొనియాడారు.



సీఈసీ, ఈసీలకు జీవితకాల రక్షణపై సుప్రీం ప్రశ్నలు!

న్యూఢిల్లీ: కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ), ఇతర ఎన్నికల కమిషనర్లకు అధికారిక విధుల నిర్వహణలో తీసుకున్న నిర్ణయాలపై కల్పించిన చట్టపరమైన రక్షణ ఇప్పుడు సుప్రీంకోర్టు పరిశీలనకు వచ్చింది. ఈ రక్షణకు సంబంధించి 2023 చట్టంలోని సెక్షన్ 16 రాజ్యాంగబద్ధతను సవాల్ చేస్తూ దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యంపై సుప్రీంకోర్టు స్పందించింది. ఈ అంశంపై వివరణ ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం, భారత ఎన్నికల సంఘానికి నోటీసులు జారీ చేసింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తులు జస్టిస్ జయమాల్యా బాగ్చి, జస్టిస్ వి. మోహనాలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం బుధవారం ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది.

ఏమిటీ సెక్షన్ 16?

ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇతర ఎన్నికల కమిషనర్ల నియామకం, సేవా నిబంధనలు, పదవీకాలానికి సంబంధించిన 2023 చట్టంలో సెక్షన్ 16ను చేర్చారు. ఈ నిబంధన ప్రకారం ప్రస్తుతం పదవిలో ఉన్న లేదా గతంలో సీఈసీ, ఎన్నికల కమిషనర్లుగా పనిచేసిన వ్యక్తులు తమ అధికారిక విధుల నిర్వహణలో చేసిన పనులు, తీసుకున్న చర్యలు లేదా వెలిబుచ్చిన మాటలకు సంబంధించి వారిపై సివిల్, క్రిమినల్ కేసులను కోర్టులు స్వీకరించడానికి లేదా కొనసాగించడానికి వీలుండదు. అంటే పదవిలో ఉన్న సమయంలోనే కాకుండా పదవీ విరమణ తర్వాత కూడా అధికారిక విధులకు సంబంధించిన చర్యలపై ఈ రక్షణ వర్తిస్తుంది. ఈ నిబంధనను సంపూర్ణ మినహాయింపుగా పరిగణిస్తున్న పిటిషనర్ దాని పరిధిని ప్రశ్నించారు.

సదుద్దేశంతో చేసిన పనులకే రక్షణ ఉండాలి

ప్రముఖ సామాజిక కార్యకర్త, న్యాయవాది అరుణ్ కుమార్ అగర్వాల్ ఈ పిటిషన్ దాఖలు చేశారు. ఆయన తరఫున న్యాయవాది నేహా రాఠీ వాదనలు వినిపించారు. ఎన్నికల సంఘం స్వతంత్రంగా పనిచేయడానికి, అనవసరమైన రాజకీయ ఒత్తిళ్లు, వేధింపులకు గురికాకుండా ఉండటానికి రక్షణ అవసరమేనని పిటిషనర్ అంగీకరించారు. అయితే ఆ రక్షణ పేరుతో అధికారులపై ఎలాంటి చట్టపరమైన చర్యలు తీసుకోకుండా పూర్తిస్థాయి నిషేధం విధించడం సరికాదని వాదించారు. ఇతర రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉన్నవారికి కల్పించే రక్షణలకు సైతం కొన్ని పరిమితులు ఉన్నాయని, ముఖ్యంగా సదుద్దేశంతో (గుడ్ ఫెయిత్) విధులు నిర్వర్తించిన సందర్భాలకే రక్షణ వర్తించే విధానం ఉండాలని పేర్కొన్నారు. కానీ సెక్షన్ 16లో అలాంటి పరిమితులు లేకపోవడం రాజ్యాంగ విరుద్ధమని అభ్యంతరం వ్యక్తం చేశారు. అధికార దుర్వినియోగం, అవినీతి లేదా చట్టవిరుద్ధమైన చర్యలకు కూడా ఈ నిబంధనను అడ్డుగా ఉపయోగించే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

ఓటర్ల జాబితా సవరణపైనా అభ్యంతరాలు

ప్రస్తుతం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా ఉన్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను కూడా పిటిషనర్ ప్రస్తావించారు. ఈ ప్రక్రియలో ఉపయోగిస్తున్న సాఫ్ట్‌వేర్ భద్రత, విశ్వసనీయత, పనితీరుపై ఇద్దరు ఎన్నికల కమిషనర్లు అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు మీడియాలో వచ్చిన కథనాలను ఉదహరించారు. ఓటర్ల జాబితా సవరణలో పారదర్శకత, సాంకేతిక వ్యవస్థల విశ్వసనీయత ఎంతో కీలకమని పేర్కొన్నారు.

భూమిపైకి నాసా టెలిస్కోప్.. భారత్‌కూ ముప్పు!

వాషింగ్టన్: అంతరిక్ష రహస్యాలను ఛేదించడంలో దాదాపు 22 ఏళ్లపాటు సేవలందించిన నాసా 'నీల్ గెహ్రెల్స్ స్విఫ్ట్ అబ్జర్వేటరీ' భూమి వాతావరణంలోకి తిరిగి ప్రవేశించనుంది. నవంబర్ 4న ఈ ప్రక్రియ జరిగే అవకాశం ఉందని నాసా, అమెరికా అంతరిక్ష దళం అంచనా వేస్తున్నాయి. టెలిస్కోప్‌లోని అధిక భాగం వాతావరణంలోనే కాలిపోయే అవకాశమున్నప్పటికీ, కొన్ని భాగాలు శకలాల రూపంలో భూమిని చేరవచ్చని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ఈ శకలాలు పడే అవకాశం ఉన్న విస్తృత ప్రాంతంలో దక్షిణ భారతదేశంలోని కొన్ని ప్రాంతాలు కూడా ఉన్నాయి. అయితే, కచ్చితంగా ఎక్కడ పడతాయో ముందుగానే చెప్పడం సాధ్యం కాదని నాసా స్పష్టం చేసింది.